PRINTED AT THE
ANDHRA ART PRESS
POWERPET - ELLORE
7-7-1939

PRINTED AT THE
ANDHRA ART PRESS
POWERPET - ELLORE
7-7-1939

శా॥ భాషాధీశ్వర ముఖ్యసూరి పరిషద్భద్రాను సంధాయియై
శేషాద్యుత్తమ మిత్రబృందయుతుడై సేనానముల్లాసియై
శేషంబున్నిజ వేత్రచాలనవశిం జెన్నొందగా జేయుచుం
శేషింగొల్చెడి వేత్రధారికి సదాసేవల్దగన్జేసెదన్॥ ౫

గీ॥ ఎవనిసారస్వత స్రోత మెంచిచూడ
వరగుణవకుళామోద సువాసితంబొ
వేదమెచ్చుటనియతిత్రో వేడ్కనిలచె
నట్టిశఠకోపముని చంద్రు నాశ్రయింతు॥ ౬

చ॥ గురువుల సన్నిధానమున గూర్మిని విద్యలనేర్చబోక యే
వరమతి వేదశాస్త్రముల వాదమొనర్చి జయించి వక్తల
న్నరపతిబద్ధశుల్కమును నాణెముగాగొని భక్తిజక్రికి
న్వరసుతనిచ్చి మామయగు వానిని గొల్చెద విష్ణుచిత్తునిన్॥ ౭

మ॥ కలిదోషంబున ధర్మవిప్లవము గల్గంగాంచి శేషాహి లో
కులగాపాడగ, వేదవేద్యుడగు వైకుంఠేశు పూర్ణాజ్ఞచే
నిలరామానుజుడై జనించికలి, మోహీభూతులం దేల్చి శ్రీ
లలనాధీశ పరత్వమున్నిలిపె నాలంబింతుతత్పాదముల్॥ ౮

సీ॥ సంకీర్ణ వేద వాక్సందేహముల బాపి, సద్ధ్యానసారంబు సరవినిడియె
విమలతత్త్వార్థము విశదంబుగావించి, సరసప్రమేయాఢ్య సారమిడయె
రామానుజాచార్య రమణీయకారుణ్య, లబ్ధాసనంబున లసితుడయ్యె
శ్రీభాష్యమును జేయు శ్రీభాష్యకారుల, కతిభక్తిసాయంబునమర జేసె

గీ॥ సమరయదుపజ్ఞుడై జెల్లు నవనిలోన
పరమమాచార్య పురుషాఖ్య పదము దనదు
వంశ్యులకునీర శిష్యుల వాసినిచ్చె
నట్టియజ్ఞార్యుమద్వంశ్యు నాశ్రయింతు॥ ౯

చ॥ కరములనెత్తి మ్రొక్కెదను కాండురి రాఘవదేశికోత్తమున్
వరదుని శేముషీవిజిత వాసవదేశికు వేదవిద్వరుం
పరహితచింతనైకరతు పంకజనాభ పదాబ్జభృంగునిం
గురుని పరావరజ్ఞు నిజగోత్రమహత్త్వ తాతపాదునిన్॥ ౧౦

గీ॥ శబ్దగగన చరగణిత శాస్త్రతతుల
కావ్యనాటక నిగమాంత గణము నెల్ల
గరుణ దెలిపిన గురువుల కలితయశుల
బరమభక్తిని గొలిచెద భవ్యనిష్ఠ॥ ౧౧

చ॥ కవులకునెల్ల నాద్యకవి కారుణికాగ్రణి భారతీకృపా
భవదనవద్యరామ నృపభవ్యతరాదిమ కావ్యకల్పనున్
భువనమునిండు కీర్తియును భూమిజమెప్పును గల్గువాడునా
కవితను వామలూరుజుడు గాచుననంతదయా వశంబునన్ ౧౨

గీ॥ భారతము జెప్పి యామ్నాయ భరము బాపి
శ్రుతులసూత్రించి శోధించి సూక్ష్మగతుల
భాగవత యోగటీకల బరగజేసి
బరగు వ్యాసాఖ్య బరమాత్మ భక్తిగొలుతు॥ ౧౩

గీ॥ కాళిదాసుని భవభూతి కల్హణాఖ్యు
బాణు బిల్హణు భారవి భవ్యభోజు
మాఘు హర్షుని దండిని మదినిదలతు
కావ్యనిర్మాణ ముఖమున కరముభక్తి॥ ౧౪

ఉ॥ మన్ననగల్గు నన్నయనుమాన్యుల తిక్కన నాచసోములన్
సన్నుతుఁ బెద్దనార్యకవి సత్కవిబమ్మెర పోతనార్యు వి
ద్వన్నుతు రామరాజకవివర్యుని భీముని ముక్కుతిమ్మనన్
మన్ననజేతు నామదిని మామకకావ్య ముఖంబునందునన్॥ ౧౫

సీ॥ అంతటను హరి ప్రాజ్ఞుడై యలరియుంట
నెవరినైనను దూషింప నింపుగాదు
వినయ వినమిత కరయుగ్మ విలసనమున
భజనజేసెద హరిదృష్టి భవులనెల్ల ౧౬

క॥ సుకవులను స్తుతిజేతురు
కుకవుల నిందింతు రెప్పుడు కూటమి విబుధుల్
సుకవులకు కుకవులకు నే
ముకుళించెద చేతు లెప్పుడు మురహరుబుద్ధిన్॥ ౧౭

క॥ వారలు వీరలు కవులే
వీరలలో వారిలోన వేరానేనున్
వారికి వీరికి నతులను
వారితముగ విష్ణుబుద్ధి వాసిగ జేతున్॥ ౧౮

గీ॥ అందరును కవిరాజులై యలరలేరు
కర్మకృతమగు వైషమ్యకలన వలన
తారతమ్యంబు గలుగును తథ్యముగను
గాన సద్విధి హరికృప గాంచవలయు॥ ౧౯

గీ॥ కాళిదాసుని కావ్యముల్ కలయజూచి
కవులు కవితను విడనాడ గలిగినారె
గరుడ గమనంబు గనుగొని కాకి తనదు
గతిని విడనాడి గద్దెక్కి గనగ గలదె॥ ౨౦

సీ॥ అందల మెక్కెడి యధిపుని గనలేక వాహకులాతని వదలగలరె
రాజ్యము బాలించు రాజును గనలేక పాలితులాతని బాయగలరె
తనకంటె యధికుడౌ దన భర్త గనలేక కులసతి యాతనిగూడకున్నె
ధనము మిక్కిలిగల్గు ధనికునిగనలేక దమకుండు ధనమును దాఛబోరె

గీ॥ పూర్వభవమున జేసిన పుణ్యమునకు
దగిన యట్లుల సకలంబు దనకు గలుగు
నందకుండెడి దానికి నరుగనేల
గనుక దనకుండు యవసంబె కాంచనంబు॥ ౨౧

గీ॥ ఆంధ్రమందైన సంస్కృతమందునైన
పూర్వులను బోలువారలు బుట్టబోరు
వీర్యముననైన శస్త్రాస్త్రవిద్యనైన
పూర్వులను బోలు రాజులు పుడమిలేరు॥ ౨౨

క॥ కవిజెప్పిన కావ్యంబుల
జవిజూచి బుధుండు దాని సరసతగూర్చున్
భువనమున బుట్టు దామర
సవరించును రుచులగూర్చి సవితయె మిగులన్॥ ౨౩

గీ॥ కనుక శక్తికి తగినట్లు కమలనాభు
కథను వర్ణింపగడగితి కరముభక్తి
భక్తి నెప్పుడు భర్తను పడతి దగిలి
చేతనైనంత సేవను జేయునట్లు॥ ౨౪

చ॥ కవనము పూర్వపుణ్యమున గానిలభింపదు లబ్ధమైన శ్రీ
ధవపద పద్మ సంస్తుతి విధానమునన్ గడతేరగావలెన్
భవము దొలంగజేయు గురుభక్తి లభింపదు లబ్ధమైన శ్రీ
ధవపదపద్మ షట్పద విధంబున నిత్యము నిల్వగావలెన్॥ ౨౫

గీ॥ ప్రతిభయును లేదు పాండితీ పటిమలేదు
శబ్దశాస్త్రాది విధులను జదువలేదు
కావ్యమొనరించగల శక్తిగలదె నాకు
బుద్ధి చాపల్య మిట్టుల బూనజేసె॥ ౨౬

గీ॥ కావ్యమును జెప్పగల శక్తి గలుగకున్న
శబ్దశాస్త్రాది విధులను జదువకున్న
పరమపావన గురుకృపభవ్యరీతి
కావ్యకల్పన జేయించగలదు వేగ॥

చ॥ కవితయు కాంతయున్స్వయముగా వశవర్తినియైనహాయిగా
భువనమునందు కీర్తియును భూరి సుఖంబును గల్గు లేనిచో
నవమతి గష్టపెట్టు చటు లార్భటి వశ్యను జేయబూనినన్
చివరకు లోకనిందయును చేకురు సౌఖ్యము లేదు లేశమున్॥

చ॥ కృతమతిమారుతాత్మజుడు కృత్తనిశాచరు డబ్ధి దాటగా
మతి చెడి మూఢవానరుడు మానుగ నబ్ధిని దాటగోరిన
ట్లతులిత శక్తివంతులగు నాంధ్రకవీంద్రుల కావ్యకల్పనా
కృతిని రచింపబూనితిని కేవల చాపలతావశంబునన్॥

మ॥ వరవల్మీక భవాభిదాన కృతమా వస్తూత్తమంబుండగా
పరకావ్యంబుల గాంచువారు గలరే భావ్యంబె భావించు మీ
విరసంబీ శ్రమయన్నచో హరికృపా వీక్షా విశేషాత్తమా
వరవాగ్బ్రహ్మము నేమిజేయవలయున్వర్ణింపుడీ సద్బుధుల్॥

ఉ॥ మైనపుతెట్టెయందు ఘనమై విలసిల్లుచునుండు పుర్వులన్
గానమెయట్లుచేతనులు గ్రాలుచునుండగ మాయయందునన్
మానుగ నద్దయాకరుడు మంజులదేహము లిచ్చిగాచె నా
దీనదయాళుడౌ హరిని ధీరులుగొల్వక యుంటబాడియే॥

చ॥ పలుకదలంప దుష్కరము భావుకరామ చరిత్రముర్వరన్
లలితము వామలూరుజ విలాసవచోమృతపూరితంబు భా
సిలెడియరంటిపంటిరుచిచే విలసిల్లెడి యాంధ్రభాషసం
కళనముజేతు నీభరత క్రమచరిత్రము కావ్యపేటికన్॥

గీ॥ పరమపావనమైయొప్పు భరతచరిత
పారిజాతసుమము భక్తి బరగనిడుదు
రామచంద్రుని పాదుకారాజమునను
దానధన్యుడనయ్యెద ధర్మసరణి॥ ౫౩

గీ॥ భరతుడెప్పుడు సీతేశపాదయుగళ
న్యస్తసర్వస్వుడై కీర్తి విస్తరించె
భరతచరితము సీతేశ పాదయుగళ
న్యస్తసర్వస్వమై కీర్తి విస్తరించు॥ ౫౪

గీ॥ వేదవేద్యుడు రాముడు వేదమరయ
రామచరితంబు భరతుడు రామచంద్ర
సోదరుడగుట నర్పింతు సొంపుగాను
భరతచరితంబు రాముని పాదములను॥ ౫౫

సీ॥ ఆటపాటలయందు నాశలేశము లేదు యర్థ మార్జించుట యసలె లేదు
పోరిగిళ్ళదిరుగుచుబ్రొద్దుబుచ్చుట లేదు పరదోషముల నెంచు పటిమ లేదు
కన్నులు గనకుండ కర్ణముల్వినకుండ జేసెడి విత్తంబు జేరలేదు
స్థిరమైన వసతియు తినుటకించుక జాలి తగురీతి దినములు తనరుచుండె

గీ॥ మనసు నీయందుమఱగెను మమత తగ్గె
కవిత యించుక నీకృపఁగలిగెనాకు
కాలమికనీవు కథలను గడపగలను
రామ రఘురామ శ్రీరామ రామ రామ॥ ౫౬

సీ॥ ఇలుదిద్దుకొనజాలుయింతియింపుగనుండ భయభక్తిబుత్రులు పలుకువినగ
బంధుగులందరు బరమాదరంబున పరమాప్తులై ప్రేమ బఱపుచుండ
మిత్రులుమిక్కిలి మేలుగూర్చుచునుండ బోధించ శిష్యులుబూనియుండ
సకలేంద్రియంబులు సరసంబుగానుండ దేహదార్ఢ్యముదివిరియుండ

గీ॥ మనసునీయందు మగ్నమై మసలుచుండ
చింత నీవిట్లుగలిగింప నిపుడె నేను
కాలమంతయు నీస్తుతి గడపవలదె
రామ రఘురామ శ్రీరామ రామ రామ॥ ౩౭

చ॥ భరతుడు ధర్మమార్గమున భక్తి విరక్తుల నీవుమెచ్చగా
తరుణిని రాజ్యము స్సిరుల తల్లులవిడి తపోనివిష్ణుడై
వరభవ దీయపాదుకల వాసిగగొల్చుచు నీవువెండియున్
ధరణిని గాచుభారమును దాల్చెడుదాక వసించెబల్లెలోఁ॥ ౩౮

ఉ॥ కానకుబోవవచ్చు ఘనకష్టములెన్నియొ బొందవచ్చు సం
ధానముజేసి బాణముల దైత్యుల గొట్టగవచ్చు బోరులో
కానగదూరవర్తులగు కాంతను బంధుల వీడవచ్చు స
న్మానిత రాజ్యభోగముల మానెడివాడు గలండెభూమిలో॥ ౩౯

చ॥ భరతునివంటి సోదరుడు భక్తుడులేడని భవ్య సత్కృతి
స్థిరమనురక్తి నీచరణ కంజములందున నుంచినాడు నీ
కరుణకు బాత్రుడై యశముగాంచి రవీందులు గల్గుదాక నీ
ధరణిని నిల్చుమీకృతిని ధర్మవిధిజ్ఞులు మెచ్చ రాఘవా॥ ౪౦

ఉ॥ తమ్మునియందు నీకుగల తాదృశ సత్కృప నెంచివీసికిం
దమ్ముని పేరుబెట్టితిని తమ్మునిమారుగ జూతువంచు నీ
తమ్ముని నిన్ను నీసతిని తథ్యముగొల్వగ బూనియీకృతి
న్నమ్మతి నీపదాబ్జయుగ సన్నిధిజేర్చితి గావవేకృపన్॥ ౪౧

మ॥ నిను సేవించుటకంటె భక్తవరుడో నీతమ్ము సేవించుటే
ఘనమౌనీదయ గాంచుమార్గమని నే గాఢంబుగా నమ్మినీ
యనుగుం దమ్ముని పేరుబెట్టితినిగా కానంద సంధాయి నీ
ఘనచారిత్రమె యిద్ది వేరుగలదే కంజాత పత్రేక్షణా॥ ౪౨

వ. అని శ్రీరామచంద్ర పాదారవింద విన్యస్త సర్వభారుండనై భానుకులాలంకార భూతుండగు శ్రీరామ చంద్రమూర్తియే యేతత్ప్రబంధ నిర్మాణ నిర్విఘ్న పరిసమాప్తి ప్రచయ గమనంబులకు ప్రధాన కర్తయనియు నా మహాత్ముని కరుణాకటాక్ష వీక్షణాను సారంబుగ నెట్లు గావలయునో యట్లనె యగుంగాకయనియు దలంచి నిశ్చింతుండనై శక్త్యాశక్త్యంబుల గణుతింపక సాహసంబున ప్రబంధ రచనా కుతూహలాయత్త చిత్తుండనై మదీయ వంశాభి క్రమం బభివర్ణించెద.

మ॥ హరినాభీరుహ పద్మమందున మహా హర్షంబునన్ బుట్టి శ్రీ
కరలోకత్రయ సృష్టిజేసి పులహాక్రత్వంగిరో ముఖ్యులౌ
పరమార్ధజ్ఞుల తండ్రి పద్మజుడు సత్ప్రఖ్యాతి పాత్రుండు భా
సురదేవార్చిత పాద పంకజుడు దాశోభావహుం డెప్పుడున్॥ ౪౩

గీ॥ ఇట్టి పద్మజపుత్రుల కేడ్వురకును
శ్రీ భరద్వాజముని వరశేఖరుండు
సప్త సామములందున నవతులేని
సరసమైన రథంతర సామమట్లు॥ ౪౪

గీ॥ ఆభరద్వాజముని వరుడధిక యశుడు
వేద వేదాంత విదులను విప్రవరుల
తర్పితామర సంఘుల తత్వవిధుల
నర్థిజనములపాలిటి యమరతరుల॥ ౪౫

గీ॥ కనియెవారలు కారణ కలితమైన
కమ్రగుణపంక్తి కార్య సంకలితమైన
పగిది నొప్పారి శాఖల భవ్యగతుల
బహువిధంబుల బరగిరి భరత భువిని॥ ౪౬

మ॥ పదిభేదంబుల నొప్పి భూసురులు సద్భావంబుల న్దుల్యులై
సముపాయంబుగ గౌడు లద్ద్రావిడులన్నా నొప్పు ద్వైవిధ్యతన్
మది నూహింప ననేకృపా మహిమచే మందేభ పంచాస్యులై
యిపమిద్ధంబను తత్త్వముద్దెలసి వారింపొంది రుర్వీస్థలిన్॥ ౪౭

గీ॥ అందు ద్రావిడులు రాజిల్లి రైదుగతుల
ఆంధ్ర ముఖభేద భిన్నులు హర్షయుతులు
వేద వేదాంగ శాస్త్రార్థ విత్తములను
వివిధవిధ ధర్మవేత్తలు విశ్వవిదులు॥ ౪౮

వ. ఆంధ్రులు ద్రావిడులు కర్ణాటులు మహారాష్ట్రులు ఘూర్జరులను భేదంబుల ద్రావిడ బ్రాహ్మణు లొప్పుచున్నవారు. అందు ద్రావిడులలో కాండూరు వంశమున పుదుప్పళీయను పురంబున,

గీ॥ విప్ర విహితంబులగు యజ్ఞ వితతినెల్ల
విధివిహితముగ జేయుట విశ్వమందు
సర్థ యుతమైన యజ్ఞమూర్త్యాఖ్యబడసి
వాది మత్తేభ సింహమై వరలుచుండె॥ ౪౯

క॥ కాండూరు యజ్ఞమూర్తికి
పాండిత్యమునందు సాటి భాషాపతియే
కాండూరు యజ్ఞమూర్తియె
కాండజ్ఞుడు కాండహారుడు కాండజ సముడున్॥ ౫౦

గీ॥ అతని శిష్యులు శాస్త్రాళి నధిగమించి
యవని నెల్లెడ దామెయై యధికకీర్తి
గలుగజేసిరి గురునకు గాఢభక్తి
నతడుగర్వాద్రి నవలీల నధివసించె॥ ౫౧

వ. అంత నొకప్పు డతడు

శా॥ శ్రీరామానుజ కీర్తి చంద్రికలచే జన్స్నాం దిశ్వేతాభవా
పారావార పరీత భూవలయము న్భావించి యజ్ఞార్యుడా
శ్రీ రామానుజ యోగిపుంగవులతో శీఘ్రిం బవాదింపగా
శ్రీరంగంబున కేగుదెంచె జయ కాంక్షీభూత చేతస్కుడై॥ ౫౨

వ. శ్రీరంగ క్షేత్రింబున శ్రీరంగనాథుని సేవించి

క. రంగని మంటపమందున
సింగంబుల మధ్యరాజ సింహాము మాడ్కిం
సంగత బుధుడగు లక్ష్మణ
పుంగవుగని వాదసరణి భోరున బలికెన్॥ ౫౩

క. రామాను జార్యవినుమీ
సామాన్యుల గెలచియింత సంతసమేలా
నా మారువారె వీరలు
నీమానము దక్కదికను నిజమిదిసుమ్మా॥ ౫౪

క. నీయుక్తి లతలగోయును
నాయుక్తి లవిత్రిమిపుడె నమ్ముము విప్రా
ధీయుక్తిని యోచింపుము
భీయుక్తుడవైన బొమ్ము భిక్షుకు నెటకో॥ ౫౫

క. శంకర సిద్ధాంతముని
శ్శంకగ నిలుపంగనేను శక్తుడ నగుటన్
బింకము లిచ్చట సాగవు
పొంకముగా లేచిపొమ్ము పోరగ గలవే॥ ౫౬

క॥ వేదంబుల శాస్త్రంబుల
వాదింపగ జాలువారు వసుధం గలరే
భేదంబు నిలుపలేవిక
వాదింపగ నేలబొమ్ము వనమున కిపుడే॥ ౫౭

వ॥ అని తనకు విశ్వాస పాత్రుఁగు శంకర మతపక్షపాతంబు-నను స్వీయ పాండిత్య విశిష్ట గర్వంబునను యజ్ఞార్యుండు యతిపతి నవలోకించి సాక్షా త్పరమేశ్వరాంశ సంభూతుండగు శంకరాచార్య వర్యుండు వక్కాణించిన శంకరాద్వైతమె పరమ సిద్ధాంతము. దానిని నేను పరిష్కృత యుక్తుల సమన్వయ మొనర్చి సరసంబుగ పరమత నిరసన పూర్వకముగ బోధించి సిద్ధాంతమును జేయగలను. మీరును నేనును వాద ప్రతివాదముల నొనర్చునెడ నొకవేళ నేనే జితుండ నైతినేని మదీయ పూర్వాశ్రమ పుత్రులతోడను మదీయాంతరంగ శిష్యుల తోడను మీకు శిష్యుండనయ్యెద. మనవాదంబునకు పదునెనిమిది దివసంబులు పరమావధి యనిబలికె. లక్ష్మణయతి సార్వభౌముడు యజ్ఞమూర్తి వచనంబుల కలరి "సాధుసత్తమ! భవదీయ ఛందానురోధంబుగ నేనును సమ్మతించితిని. నేను మీకుతగిన సమాధానముల దెలుప లేకుంటినేని పరతత్త్వ నిర్ణయ ప్రవృత్తినిమాని తద్విహితగ్రంధరచను విసర్జించెద" నని వచించిరి. అంత యిరువురును తమతమ వాదంబులకు తగిన సంవిధానంబుల నొనర్చుకొనుచుండిరి. అపుడు యజ్ఞార్యుండు సంపూర్ణ చంద్రుని కబళింపబోవు సైంహికేయుని యట్లు స్వమతోపన్యాసము నిట్లు బలుక దొడగెను.

సీ॥ 'బ్రహ్మంబుసత్యంబు బ్రహ్మమె మాయనుజేరగ జీవుడై చెలగుచుండు
గావున జగమెల్లగను గాన మిథ్యయె భ్రాంతిని నిజమన బరగుచుండు
బ్రహ్మ విజ్ఞానంబుబడసిన జీవుడు బ్రహ్మమై యొప్పును ప్రబలముగను
జ్ఞానంబె మోక్షము జక్కగగూర్చును తత్త్వమసియొకటె తగినదారి॥

గీ॥ భ్రాంతిరజ్జువు సర్పమై ప్రబలినట్లు
మిథ్యాజగమున దోచును తథ్యబుద్ధి
ఘటమునందలి గగనంబు ఘటముబగుల
పూర్ణ నభమున జేరును తూర్ణముగను॥

గీ॥

సీ॥ అహహా మాయను వీడిన యమలతముడు
తత్త్వమస్యాది వాక్యార్థ తత్త్వమరసి
నిర్గుణబ్రహ్మ విజ్ఞాన నిరతుడగుచు
నాశ్రయించును బ్రహ్మ ననన్యగతిని॥ ౫౯

గీ॥ స్వప్నమునఁదోచునది యెల్ల స్వప్నహీన
కాలమునెనట్లు మిథ్యగ గనునో మనుజు
డజ్ఞదశయందు గనుచున్న యఖిలజగము
మిథ్యగాఁదోచుజ్ఞానికి తథ్యముగను॥ ౬౦

గీ॥ వేదశాస్త్రపురాణాది వివిధకళలు
ప్రథమదశయందు ముఖ్యతబడసియుండు
జ్ఞానికవియెల్ల మిథ్యలు సర్వవిధులు
సర్వకర్మలు జ్ఞానికి జరుపదగవు॥ ౬౧

గీ॥ నిత్యవస్తువు పరమాత్మ నియతముగను
నతనికంటెను మఱియేది యసలెలేదు
గానవద్వైతసిద్ధిని గనినవాడు
నిర్గుణబ్రహ్మయగు సుమ్ము నిశ్చయముగ॥ ౬౨

క॥ వాదము జేయగ శాస్త్రము
వేదముదగియుండుగాని వేబఱికింపన్
గాదుసుమీ పరమార్థము
లేదుసుమీ బ్రహ్మకంటె లేశముపరమున్॥ ౬౩

గీ॥ కర్మనోనరింపగలుగును కర్మతులకు
జ్ఞానమంతటకర్మ సంసక్తివిడచి
సన్యసించుచు వైరాగ్య సక్తుడగుచు
మోక్షమొందును బ్రహ్మమయా మోదమునను॥ ౬౪

గీ॥ నామరూప విహీనమై నాశముగను
నిర్గుణబ్రహ్మమయల రారు నిశ్చయముగ
గనుల కగుపించునదియెల్ల కల్లయగును
బ్రహ్మమంతట పూర్ణమై ప్రబలియుండు॥ ౬౫

వ॥ అను మొదలగు ప్రబలతమ సహేతుకోపపత్తుల నుగ్గడించుచు సకల శాస్త్రంబులను సర్వ నిగమంబులను స్వమతానుకూలంబుగ సమన్వయించుచు సత్యుక్తి ఛలోక్త్యాదుల నతి బహు ప్రగల్భంబుగ తర్కాతర్క ఘోరవాదంబు జరుపుచు సభాస్తీర్ణ మహా విద్వాంసు లందరు నిర్విణ్ణులై యుండునటుల ఘోరంబుగవర్షించు వార్షిక మేఘంబుపగిది ప్రసంగించె.' యతి సార్వభౌముడు విప్రపుంగవు నవలోకించి ప్రతి తర్కంబుల నాతని వావదూకత నాపి శాంతంబుగ చిరునగవు నవ్వుచు దగిన సమాధానంబుల నుడువుచు 'విప్రోత్తమ! బ్రహ్మజ్ఞానానందమయుడని యంగీకరించి నామ రూపంబులు లేవనుట పొసగదు. నిర్గుణ శ్రుతులకు హేయగుణ రాహిత్యంబును సగుణశ్రుతుల కనంత కళ్యాణ గుణాకర త్వంబును నర్థంబుగాని మీ రుపపా దించునది యర్థముగాదు. జీవేశ్వరుల కైక్యంబు బలికిన పరాత్పరత్వంబు పరమేశ్వరునకు లేకపోవును. ఈశ్వరోత్పత్తి లయాంగీకారంబున వేద శాస్త్రంబులు వితథంబులగును. జగంబునకుమిథ్యాత్వం బంగీకరించిన వేద వేదాంతంబులకును సకల స్మృతులకును మిథ్యాత్వంబుసంభవించు. అద్దాని ననుమతించిన భవదీయ వేదాధ్య యన తదనుష్ఠానాదులు వ్యర్థంబులు వేద శాస్త్రంబులు హేయగుణ రహితుడు సౌశీల్య సౌలభ్యాది సకల సద్గుణాశ్రయుడు సర్వేశ్వరుడు సర్వ నియత సర్వవ్యాపియగు శ్రియఃపతిని పరాత్పరునిగ వచించు చున్నవి. జ్ఞానానందాది గుణములు కలవనియూ బ్రహ్మమనియు నుడువుమీరు నామధేయ రూపధేయంబులు

బ్రహ్మకు గలవనవలెను. ఘటాకాశంబు మహాకాశంబున గలయు భంగి జీవులు బ్రహ్మంబున గలియుదురనతగదు. జీవులు భగవచ్ఛేషభూతులు బహు సంఖ్యాకులు. బ్రహ్మవలెనె నిత్యులు. ప్రకృతియు నిత్యము. త్రైగుణ్య విషయములగు శ్రుతులకు శుద్ధసాత్త్విక శ్రుతుల విమర్శనంబున ప్రామాణ్యంబు వక్కాణింప నగును. భవత్కథిత రజ్జుసర్ప భ్రాంతియు పొసగదు. సత్యరజ్జుజ్ఞానము సత్య సర్పజ్ఞానము గలవానికి యుపాధి వశంబున భ్రమగలిగిన గలుగును. సర్పరజ్జు జ్ఞానము లేని వానికి యట్టి భ్రమగలుగ నేరదు. మీకు జగము మిథ్య. తదంతర్గత సర్ప రజ్జువులు మిథ్యలు. ఈ మిథ్యాపరంపరలతో సత్యజ్ఞానమును మీరెట్లు సాధింపగలరు. బ్రహ్మను ప్రకృతి బంధింపనేరదు. అట్లు బంధించిన సర్వేశ్వరత్వము సర్వశక్తిత్వము సర్వ నియంతృత్వము బ్రహ్మకు లేకపోవును. బ్రహ్మజ్ఞానముగల జీవుడు బ్రహ్మజ్ఞానియగునుగాని బ్రహ్మ గానేరడు. జ్ఞానకర్మ సముచ్చయమె మోక్షసాధనము. కేవల జ్ఞానము మోక్ష సాధనము కానేరదు. మీరు వేదనిత్యత నంగీకరించరు. వేద నిత్యత నంగీకరించిన మీరుపపాదించు నద్వైతమునకు భంగము వాటిల్లును. మీ వేదశాస్త్ర పఠనాయాసము నిరర్థకము. దాన నిసుమంతయు మీకులాభంబు లేదు. మీకును నాస్తికులకును భేదమించుకయు గనుపించదు. సన్యసించినను లేకున్నను భక్తిజ్ఞాన వైరాగ్యంబులు సత్కర్మానుష్ఠానము తత్త్వజ్ఞానము యాచార్య కృప మోక్షసాధనములు.

సీ॥ బ్రహ్మ సత్యంబని బలుకుచు జగమెల్ల మిథ్యయనుటచేత మీరుగూడ
బౌద్ధమార్గంబున బడుటయింతియెగాని, దానలాభము లేదు తలప మీకు
వేదశాస్త్రములు వేదాంతములు ధర్మశాస్త్రములు సురలు సకలమునులు
గనుల పండువుగాగ గనుపించు జగమెల్ల మిథ్యయనుచు బల్కమీకు తగదు

గీ॥ మిథ్యయనిపల్కి మోసము మిగులజేసి
వలయు వస్తువులను నెల్ల వసగనుచు
బ్రహ్మనేననిపల్కుచు బాధ లేక
మయిన గల్గిన లోక యాపలనేల॥' ౬౬

వ॥ అను మొదలగు పరిష్కృత యుక్తుల బలుకుచు లక్ష్మణ యోగియు యజ్ఞమూర్తియు నితరేతరాక్షేపణ పూర్వకముగ పరస్పర వాద సరసనంబుల నొనర్చుచు పదియారు దినంబులు వెసుదీయక కర్కశ వాదంబొనర్చిరి. పదియేడవ దినంబున యజ్ఞమూర్తి ప్రణవ మను ధనుసున నాత్మయను బాణంబు దొడగివేయ పరబ్రహ్మంబను లక్ష్యంబున గలియునని యభేదంబు స్పష్టంబుగ నిర్ణయించి మహాట్టహాసం బొనర్చిన సర్వజ్ఞుండయ్యును రామానుజ యతిచక్రవర్తి సమాధానము రేపు వినిపించెదనని బలికి యాదిన శేషంబున వాదంబు జాలించె. ఆరేయి యుడయవరులకు శ్రీరంగనాథుడుస్వప్న సాక్షాత్కారుడై నీకీ చింతయేల, యీతడు నీకు శిష్యుండు కాగలడని బలికి యదృశ్యుండయ్యె. అట యజ్ఞమూర్తికిని శ్రీరంగ నాథుడు స్వప్నంబున సాక్షాత్కరించి రామానుజుండు మదాజ్ఞను మర్త్యమను లోకమున నవతరించిన సహస్ర ఫణియగు శేషుడు నీవాతనితోడ మిథ్యా వాదంజేల జేసెదు. నిన్నటి నీ యుపన్యాసమును నీవు పరిశీలించుకొనుము. విల్లు శరము లక్ష్యము భిన్నభిన్నములుగావా? లక్ష్యమగు పరబ్రహ్మమునందు జీవుడను బాణము ప్రణవమను చాపంబున సత్వవంతులచే నాకృష్టమై పద్మకాంతుని యురమున గౌంస్తుభమను మిషను చేరునని యర్థము. దానిని నీవెట్లు యభేద పక్షమున సమర్థించగలవు నీవే యాలోచించుకొనుము. నీవు మదీయానుగ్రహమును కోటితివేసి లక్ష్మణయోగి నాశ్రయింపుమని బలికి యదృశ్యుండయ్యె. మరుదినంబున సభామందిరంబున యజ్ఞమూర్తి యతిలోక చక్రవర్తి నవలోకించి సర్వశేషికి సర్వవిధ

కైంకర్య కరుడగు శ్రేషాహి యీమహాను భావుడని దలచి తత్పాదార విందంబులం బడిన నా మహాత్ముండు దయా పూర్వకంబుగ నిజ కరంబుల నెత్తి నా సమాధానము వినకుండ నిట్లు చేతతగదు. నిన్న మీా రుపన్య సించినది భేదవాదమున కనుకూలముగాని యభేదమునకు సహాయకారి కానేరదని తగిన యుక్తుల బలుకబోవుచుండ యజ్ఞమూర్తి పునః ప్రణతుడై యిట్లనియె.

క॥ పాపిష్టుండను దుష్టుడ
గోపిని మూఢుండ ఖలుడ, కుత్సితమతినే
నేపగిదిని భవజలనిధి
నేపుగ దాటంగగలను నేర్పడ జెప్పుమీా॥ ౬౭

క॥ చేసిన వన్నియు దప్పులె
దోసిలి యొగ్గెదను భీతి, దోషుడననుటన్
భాసుర కరుణారసమున
దాసునిగా వంగవలయు తత్వసుబోధన్॥ ౬౮

క॥ చదివితినని గర్వించితి
చదువగ లేదనుచు నిపుడు చక్కగ దెలిసెన్
చదివింపుము నను నిప్పుడు
చదివెదనీ చరణపద్మ సన్నిధియందున్॥ ౬౯

క॥ గడచినదానికి వగవను
గడవంగా నున్నదాని గాపాడుకొనన్
నడవడియిక బోధింపుము
వడిదాటెద నీదుకరుణ పరభవ జలధిన్॥ ౭౦

క. మనుజుడవని నేదలచితి
ఘనముగ శేషాహివనుచు గట్టిగ దెలసెన్
ననుగావుము నినుగొలిచెద
మనమొఱ నీపాదధూళి మలినతనుడనై॥ ౭౧

వ. అని యనేకవిధంబుల విన్నవించు నా యజ్ఞమూర్తిం గనుంగొని కరుణాంతరంగిత హృదయుండై యతి చక్రవర్తి యగు రామానుజాచార్య వర్యుండు తన సన్నిధినున్న సాత్త్విక శిఖామణుల నవలోకించి, "యితండు సర్వవిదుండు. మన కంతరంగికమిత్రుండు. అదియునుం గాక,

క. పదునెనిమిది దివసంబులు
నిరతంబుగ వాదకేళి విబుధులుమెచ్చ
న్బదునెరిగి యుక్తిశరముల
సదమల గుణశాలి సలిపె జక్కని ఫణితిన్॥ ౭౨

వ. మఱియు నితని పాండిత్యము సర్వతోముఖము-అద్వితీయము. నాకితఁ డంతరంగ మిత్రుడని దలచినాడనని బలికి యజ్ఞమూర్తి నవలోకించి మృదుఫణితి తత్త్వహితంబుల ఘటకాద్వయంబు సరసంబుగ, నుపదేశించి, వివిత తత్త్వ విశేషుండగు నాధీరునకు బంచ సంస్కారంబుల గటాక్షించి యరుళాళ ప్పెరుమాళెంబెరు మానారనెడి నామధేయంబు గృపజేసె. అప్పుడు యజ్ఞమూర్తితోడ నరుదెంచిన తన్మిత్రులును తత్పూర్వాశ్రమ పుత్రులును తత్పౌత్రులును, తద్బంధువులును రామానుజ యతిచక్రవర్తి శ్రీపాదంబుల నాశ్రయింప బ్రార్థించిరి.

రామానుజ యతిపుంగవుండును వారిం గనుంగొని వారలనందర నరుళాళ ప్పెరుమాళెం బెరుమానారుల శ్రీపాదంబుల నాశ్రయింపజేసి పదమంబులగు బహుహితంబుల నుపదేశించి యరుళాళ ప్పెరుమాళెం

బెరు మానారుల సకరుణంబుగ చతుస్సప్తతి సింహాసనస్థులతో నొకనిగ నియమించి తత్ప్రసాదితంబులగు జ్ఞాన సార ప్రమేయ సారంబుల నవలోకించి యానందించి యా గ్రంథంబుల నాదర పూర్వకంబుగ గ్రహించె. అంత నాయరుళాళ ప్పెరుమాళెంబెరుమానారుల పూర్వాశ్రమ పుత్రుండును బ్రిక్రుతాశ్రమ స్వపాదయుగళ సంశ్రిత శిష్యవర్యుండును నగు యచ్చానను వరదార్యునకు కృష్ణ దేశికుండును, కృష్ణదేశికునకు గోవింద మునియు గోవిందమునికి లక్ష్మణయోగియు, లక్ష్మణయోగికి పెదతిరుమల శ్రీ వేంకటేశ్వర సర్వసామ్రాజ్య సర్వస్వ పరిపాలకుండగు శ్రీశైల రామానుజమునియు, నా సాధువర్యుని బదమూడవతరమున గల శ్రీనివాస దేశికునకు పెద్ద నరసింహా చార్యుండును, చిన నరసింహా చార్యుండును శ్రీరామాచార్యుండును ముగ్గు రాత్మజులు గలిగిరి. అందు పెద్ద నరసింహాచార్యుని వంశము నెల్లూరునను, శ్రీరామాచార్యుని వంశము ఖాసింకోట పురమునను విరాజిల్లుచుండెడివి. చిన నరసింహా చార్యుల వంశమున,

క. ఆ నరసింహా చార్యులు
భానుశశాంకాగ్ని నిభుల భవ్యుల ముగురన్
సూనుల వేడుకగనియెను
మానితగుణ రత్నహారమండి తగళులన్॥ 23

గీ॥ వెంకటార్యవరుడు తిరువేంగళార్య
గురుడు నరసింహనామక గురువరుండు
విమలతత్వార్థ విజ్ఞాన విదులుఘనులు
సరస పాండిత్యయుతులును సత్యయుతులు॥ 24

వ॥ అందు తిరువేంగళ దేశికునకు లక్ష్మణ బుధవరుండును లక్ష్మణ బుధవరునకు నరసింహా చార్యుండును శ్రీనివాస దేశికుడును

విషయ వాంఛలమానిన వింతవాడు
సుఖము దుఃఖంబు నొకరీతి జూచువాడు॥ ౭౬

సీ॥ అధికోర్వరాసిద్ధి నవలీల నార్జించి, యప్పరాయల కృపనధిపుడగుచు
పుత్ర పౌత్రాదుల పూజలదానొంది, పూజ్యులనెల్లను పూజదనిపి
శ్రీభాష్య తత్త్వార్థశరతతి శిష్యాళి,విజితాన్యమతవాది విజయుడగుచు
ద్రవిడ వేదాబ్ధినిదరచి దీసిన సుధ, విబుధుల కర్పించి వినుతిగాంచి

గీ॥ సకలవిద్యల దనతోడ, సాటిలేక
శమదమాదులతోగూడి, సత్వగుణుడు
చిరము జీవించి చిరకీర్తి, చేతదనరి
వేంకటార్యుండు వేదార్థ, వేదియొప్పె॥ ౭౭

గీ॥ ధీరుడాతడు గాంచెను ధీరవరుల
తిరుమలార్యుని వేంకట దేశికేంద్రు
నారసింహార్యు హరిపాద నళినభక్తు
వేద వేదాంతవిదులను వేడ్కతోడ॥ ౭౮

గీ॥ అందు తిరుమల దేశికు డార్యసుతుడు
వేద వేదాంగ శాస్త్రార్థ వేదియధిగ
తార్థ పంచక విజ్ఞానుడ ఘువిదూరు
డఖిల సద్గుణ గేయుడై యలరె భువిని॥ ౭౯

వ. అతడు,

సీ॥ పురుషోత్తముడనంచు సిరిపిడి పరువేడి చెయిజాచి యాచించెసిగ్గులేక
ద్విజరాజుతానంచు ద్వేషించిదయలేకతమ్ములసిరిగూల్చిదాయయయ్యో
మిత్రుడనేనంచు మితిలేక గర్వించి కువలయ విభవంబు గూల్చెనయ్యో
దక్షుడ నేనంచు దైవము దూషింప దనయాగమంతయు దగ్ధమయ్యో॥

విషయ వాంఛలమానిన వింతవాడు
సుఖము దుఃఖంబు నొకరీతి జూచువాడు॥ ౨౬

సీ॥ అధికోర్వరాసిద్ధి సవలీల నార్జించి, యప్పరాయల కృపనధికుడగుచు
పుత్త్ర పౌత్త్రాదుల పూజలదానొంది, పూజ్యుల నెల్లను పూజదనిపి
శ్రీభాష్య తత్త్వార్థశరపతి శిష్యాళి, విజితాన్యమతవాది విజయుడగుచు
ద్రవిడ వేదాబ్ధినిదరచి దీసిన సుధ, విబుధుల కర్పించి వినుతిగాంచి

గీ॥ సకలవిద్యల దనతోడ, సాటిలేక
శమదమాదులతోగూడి, సత్త్వగుణుడు
చిరము జీవించి చిరకీర్తి, చేతదనరి
వేంక టార్యుండు వేదార్థ, వేదియొప్పె॥ ౨౭

గీ॥ ధీరుడాతడు గాంచెను ధీరవరుల
తిరుమలార్యుని వేంకట దేశికేంద్రు
నారసింహార్యు హరిపాద నళినభక్తు
వేద వేదాంతవిదులను వేడ్కతోడ॥ ౨౮

గీ॥ అందు తిరుమల దేశికు డార్యనుతుడు
వేద వేదాంగ శాస్త్రార్థ వేదియధిగ
తార్థ పంచక విజ్ఞానుడ ఘవిదూరు
డఖిల సద్గుణ గేయుడై యలరె భువిని॥ ౨౯

వ. అతడు,

సీ॥ పురుషోత్తముడనంచు సిరివీడి పరువేడి చెయిజాచి యాచించె సిగ్గులేక
ద్విజరాజు తానంచు ద్వేషించి దయలేక తమ్ములసిరిగూల్చె దాయయయ్యొ
మిత్త్రుడ నేనంచు మితిలేక గర్వించి కువలయ విభవంబు గూల్చెనయ్యొ
దక్షుడ నేనంచు దైవము దూషింప దనయాగమంతయు దగ్ధమయ్యొ॥

గీ॥ ననుచు వామనుచంద్రుని యర్థుదక్షు
బలిని సిరులచే భిక్షుల భక్తిసురల
దయను దమ్ముల సిరిగూర్చి దనియజేసి
పరులకైనను మిత్రుడై బరగెమిగుల॥ ౮౦

క॥ ఆతిరుమలార్య సూనుడు
శ్రీ తిరుమల గురువరుండు శ్రీపతిభక్తిన్
పాతిత సర్వాఘౌఘుడు
ఖ్యాతిగ కాలంబు గడపె కలుములతోడన్॥ ౮౧

వ. ఆ మహాపురుషుడు,

సీ॥ పద్మాక్షు చింతనాపార వశ్యముచేత సకలంబు మరిచిన సత్వమూర్తి
షడ్దర్శినీ జ్ఞానశక్తినియుక్తిచే సధరితాది తినంద నార్యవరుడు
స్వీయోక్తిమారుతక్షిప్రవేగోద్ధూత, పరవాదితూలమై బరగువాడు
సకలభూతములకుసతతంబుహితవునుసలుపుచుండెడిసాధుసత్తముండు॥

గీ॥ వరభరద్వాజ గోత్రాబ్ధి వారిజారి
బంధుజన బృంద మందార భవ్యతరువు
శ్రీశపరతత్వ నిర్ణయ శీలుడాఢ్యు
డధిక కీర్తికి నిలయుండు హర్షయుతుడు॥ ౮౨

క. తిరుమల దేశిక వర్యుడు
తిరముగ బెండ్లాడెగరుణ తిరుమల దేవిన్
హారితస గోత్రజాతను
కరివరదుని పాదభక్తి గలిగిన దానిన్ ౮౩

వ. అ దంపతులకు,

ఉ॥ శ్రీ జయదాన ధీయుతులు సేవిత రామపదారవిందులున్
రాజత సద్గుణాస్పదులు రాఘవ లక్ష్మణ దేశికోత్తముల్
ధీజిత దేవపూజితులు ధీరులు సర్వవిద గ్రగణ్యులున్
భూజన వంద్య సత్పదులు బుత్రులు బుట్టిరి వంశపావనుల్॥ ౮౪

వ. వారిలోపల జ్యేష్ఠుడు రాఘవదేశికుడు ద్వితీయుడు లక్ష్మణాచార్యులు. అందు లక్ష్మణాచార్యుడు దన ప్రథమ పత్నియగు యచ్చమాంబయందు సకల సద్గుణ నిధియగు నరసమాంబను, ముగ్గురు పుత్రులను గనియెను. వారిలో నరసమయను పరమసాధ్వీమణి స్త్రీ సంతతి యభివృద్ధి నొందు చున్నయది.

గీ॥ అరయ రాఘవ దేశికు డార్యనుతుడు
సకల సద్గుణ సంచయ సంయుతుండు
ధర్మపథవర్తి శిష్టేష్ట దాన రతుడు
మంత్రి రత్నాను సంధాన మహితవృత్తి॥ ౮౫

సీ॥ ప్రతిపదావర్తిత పరమాత్మ చింతనా పరవశచిత్తుడు భక్తిరతుడు
పరభీషణంబుగ పరతత్వ నిర్ణయ దక్షుడు దశరథ తనయభక్తు
డతి కృపావిత శిష్యహర్షద, తత్వార్థ బోధనాసక్తుడు భూరివిదుడు
నిఖిలాగమజ్ఞుడు నిశ్చిత తత్వుడు సకల ధర్మవిదుడు సాత్వికుండు॥

గీ॥ విశ్వమందున గనుచున్నవి విధవస్తు
సంచయంబుల విడనాడ జాలునట్టి
గాఢ వైరాగ్య యుక్తుడు కర్మఠుండు
బంధరహితుడు పాతిత విషయభరుడు॥ ౮౬

గీ॥ రాఘవార్యుడు నరసమ రమణియందు
గనియె చూడ మగమలాభ కాంచనాంగి
వేంకటార్యుని నరసింహ విబుధ వరుని
దనయ నొక్కతె నిద్దర తనయవరుల॥ ౮౭

గీ॥ అందు వేంకట దేశికు డమితశక్తి
కవిజనంబులనెల్లను కవితజేక
మోహినీ నాటకము వ్రాసి మోదమునను
సంతసింపగ జేసెను చతురుడగుచు॥ ౮౮

వ. అంతె నా రాఘవాచార్యుడు,

క. ఘనవంశ వృద్ధిగోరుచు
ననుగుణయగు వేంకటాంబ నతిహర్షమునన్
మనమలర బెండ్లియాడెను
జనకాత్మజ గొన్న రామచంద్రుని బోలెన్॥ ౮౯

వ. ఆ వేంకటాంబ.

సీ॥ సతియని చేకొంది సచివుని నెమ్మేను సగముజేసినచాన సతియెయగునె
పతి దనవశుడని పతిరొమ్మునను బండు సతికిజంచలతయు సరసమగునె
పతివలదని జెప్ప బలవంతమున నేగి బరగృహముననుంట బరవుయగునె
స్థిరయని బేరంది బిరబిర సితరుల దరిజేరుచుండుట దగవుయగునె॥

గీ॥ యనుచు సతిని రమను సీతనచల దెగడి
వినయ భయ భక్తి సద్వృత్తి విభవశీల
సత్య శమదమ వైరాగ్య సహిత యగుచు
విప్రుల వర్తించె నాతల్లి వేంకటాంబ॥ ౯౦

గీ॥ అట్టివారికి సుతుడనై పుట్టినాడ
వేంకట తిరుమలాచార్య విశదనామ
ధేయుడను గురుపద భక్తి దెలిపినటుల
గడగినాడను వ్రాయగ గనుడుబుధులు॥ ౯౧

గీ॥ శాశ్వతానంద పదమున సంచరింప
భరత గురువరు పదయుగ్మ భజనసేయ
దలచి పండిత కవివర దయనుగోరి
భరత చరితంబు బలికెద భవ్యులలర॥ ౯౨

వ. అని బుధవరకవి వరసమ్మతింగొని నా చిత్తంబున శ్రీరామ
చంద్ర పాదారవిందయుగళ సన్నిధానంబు గల్పించుకొని

షష్ఠ్యంతములు.

క॥ శ్రీరామచంద్ర మూర్తికి
పారావారాభినంద్య పదయుగ్మునకున్
క్రూరాసుర సంహర్తకు
నారాయణ వైభవాఢ్య నరరూపునకున్॥ ౬౩

క॥ నవఘననిభ కాయునకున్
సవనచయాహూతవిబుధ సంఘస్తుతికిన్
పవన తనయార్చితునకున్
భవపాశవిమోచనాఢ్య పదయుగ్మునకున్॥ ౬౪

క॥ భానుకుల రాజపాలిత
మానవపరిపూర్ణ భాగ్య మందారునకున్
భానుజవాంఛా ప్రదునకు
మానిజనావన పరిణత మానితస్తుతికిన్॥ ౬౫

క॥ దశరథతనయాగ్రణికిన్
వశిహృదయనికేతనస్థ వరపాదునకున్
దశకంఠ కంఠలుంఠన
వశవర్తితకీర్తిపుష్ప వాసితభువికిన్॥ ౬౬

క॥ కరధృతవర చాపునకున్
కరుణావితగాత్రమర్షి కాంతామణికిన్
ఖరదూషణ సంహర్తకు
నరరూపవిరాజమాన నలినాక్షునకున్॥ ౬౭

క॥ లోకైకారాధ్యునకున్
ప్రాకృతజనదూరభూత పాదద్వయికిన్
త్రైకాల్య నిత్యునకుపా
ణౌకృతనరనాడపత్యునకు రామునకున్॥ ౯౮

క॥ అభ్యస్తతత్త్వ సంచయ
సభ్యజనారాధనీయ సత్పాదునకున్
అభ్యర్థ నీయమాపున
కిభ్యజనాలభ్య భక్త బృందోన్నతికిన్॥ ౯౯

క॥ భక్తిని భరతచరిత్రము
శక్తికి తగినట్లువ్రాసి జానగురీతిన్
ముక్తికి మూలముగావున
రక్తి నిడుమురామపాద రాజీవమునన్॥ ౧౦౦

వ॥ అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నేనొనర్పం బూనిన భరత చరిత్రంబను మహాప్రబంధమునకు కథాక్రమం బెట్టిదనిన తొల్లి పరమ కారుణికుండైన వాల్మీకి మహర్షి యొకానొక దినంబున దన యాశ్రమమున నుండ దివ్యమునియగు నారదుండు జనుదెంచి సత్కృతుండై యుపవిష్టుండై యుండ వినయంబున వాల్మీకి నారదుం గనుంగొని మహాత్మా! దివ్యమునీంద్ర! నారద! నీవుసర్వజ్ఞుండవు మధ్యమలోకంబున నిప్పుడు సకల కళ్యాణగుణ సమన్వితుండగు పరమ పురుషుం డెవ్వండో దెలియ బలుకుమని ప్రశ్నించిన నారదుండు భూతభవిష్యద్వర్తమాన విదుండుగావున గరుణ వాల్మీకిం గనుంగొని పరమ పురుషుండగు నారాయణుండు; 'పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చదుష్కృతాం ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే' యనినట్లు సాధు పరిత్రాణమునకు దుష్ట సంహారమునకు ధర్మ సంస్థాపనమునకు రఘు

వంశమున రామ నామధేయుడై యవతరించి తన తమ్ములగు భరత లక్ష్మణ శత్రుఘ్నులతోడను. రమాదేవ్యంశ జయగు దన ప్రాణ ప్రేయసి సీతతోడను గూడి దుష్ట సంహారణంబును శిష్ట పరిపాలనంబును ధర్మసంస్థాపనంబును జేసి పదకొండు వేల సంవత్సరంబులు మధ్యమ లోకమును బాలించి పిదప దన నిత్యనివాసంబగు శ్రీ వైకుంఠలోకమున కేగునని సంగ్రహంబుగ రామచరితం బుపదేశించి యథేచ్ఛం జనియె. అంత వాల్మీకి మహర్షి శిష్యుడగు భరద్వాజుండనువర్తింప కాల్య కృత్యంబుల దీర్చుటకుగాను తమసానదీ తీరంబునకు జని యట రూప సంపద మనో నయనంబుల కతి మోదంబు గల్పించుచు నవ్యక్త మధుర స్వనంబున కర్ణ పర్వం బొనర్చుచు మదనక్రీడల విహరించుచున్న క్రౌంచ పక్షి మిధునంబున పురుష పక్షిని క్రూరచిత్తుండగు నిషాదుండొకడు వాడిబాణంబున గూల్చిన యాడుపక్షి దీనస్వరంబున సకరుణంబుగ విలపించు చుండుట కటాక్షించి చింతా కోపంబులు తరంగితంబు లగుచుండ వ్యాధుని శపింప సంకల్పించునా మహర్షినోట.

శ్లో॥ 'మానిషాద ప్రతిష్టాంత్వమగ మశ్శాశ్వతీ స్సమాః
యత్క్రౌంచ మిధునా దేకమవధీః కామమోహితం॥

వ. శపింపబూనిన వాల్మీకి వదన గహ్వరంబునుండి తంత్రీలయ సమన్వితంబును సమపాద చతుష్టయ విరాజితంబును ద్వాత్రింశదక్షర బంధురంబు ననుష్టుప్ఛందవిహిత శ్లోకంబప్రయత్నంబున వెడలె. వాల్మీకియు భరద్వాజుండును విస్మిత హృదయులై కారణములేని కార్య మిట్లుదయించుటకు హేతువేమి యని యాలోచించుచు కారణంబు దెలియనేరక బహువారములా శ్లోకమును పఠించుచు కాల్యకృత్యంబుల నెరవేర్చి స్వాశ్రమంబునకు విచ్చేసియుపవిష్టులై దదేక కధ్యానంబున నుండ చతుర్దశభువన నిర్మాణ ధురీణుడగు చతురాననుడు సన్ని

హితుడైన ప్రాచేతసుండు భయభక్తుల ముప్పిరిగొన లేచి తన జనకునకు సాష్టాంగనమస్కారముల సల్పించి పూజించి తగిన యాసనంబుననునిచి సవినయంబుగ మహానుభావ నేను వ్యాధుని శపింపదలచిన నానోట శ్లోకమొకటి యావిర్భవించినది ’ దీనికారణంబు విశదీకరింపుమని ప్రార్థించె. కమలాసనుండు కరుణా కటాక్ష తరంగిత హృదయుడై పుత్రరత్నమా మదీయచ్ఛందానుసారముగ వాణి నీ వదనంబునుండి నీశ్లోకమును వెడలింపజేసినది. ఇందు నారదుడు నీకుపదేశించిన రామకథయంతయు సంగ్రహముగ గలదు. ఇట్టి శ్లోకములచేతనె రామచరితమంతయు వర్ణింపుము. రామచరితమంతయు నీహృదయంబున సన్నిహితమగును. మదాజ్ఞానుసారము రామాయణ మహాకావ్యమును రచించుమని యాజ్ఞాపించి యంతర్హితుండయ్యె. వాల్మీకి మహర్షియు సుప్రక్షాళితపాణిపాదుండై ప్రాగభిముఖముగ నుపవిష్టుడై యచల సమాధియోగమున రామచరితము నంతయు దెలసి క్రమంబుగ చతుర్వింశత్సహస్రశ్లోకముల గాయత్రీమంత్రాక్షర సంఘటితముగ రామచరితమును సర్వమును సంపూర్ణముగ భూతభవిష్యద్వర్తమాన చరితముల విడువక బూర్తిజేసి యీ మహాప్రబంధమును సత్సభలనెవరు వినిపింతురని యాలోచించుచుండ సీతాపుత్రులును కుశీలవులును కుశలవ నామధేయులు నిజ గురుపాదముల ప్రణమిల్ల నేతెంచి ప్రణమిల్లిన వారినవలోకించి సంతసించి వారి కిరువురకిని రామాయణ మహాకావ్యమును సవిస్తరముగ సాంగోపాంగముగ నుపదేశించె. అంత నా యిరువురు కోసలదేశమునగల ప్రసిద్ధపురముల కేగి చక్కని రాగాలాపముల సత్సభల శ్రీరామాయణమును వినిపించుచుండిరి. అంత నొక దినంబున నయోధ్యాపురవరమున కేతెంచి రాజమందిరమున శ్రీరామచంద్రుని సమీపమున వాల్మీకిప్రోక్త శ్రీమద్రామాయణమును పఠించిరి తద్వృత్తాంతా తర్గతేతి వృత్తసహితంబగు భరత చరిత్రమును తెనుంగు భాషననువదించుచున్నాడ.

సీ॥ తొల్లియావైవస్వతుడు మొదలుగగొని
యేవంశజులసాత్తు యీధరిత్రి
సాగరాభిఖ్యను సగరఖాని తమకాట
వారిధిదాల్చెను వైభవముగ
సగరుడీ కులమున జన్మించి యరువది
వేల బుత్రులతోడ వెలసెనట్టి
యిక్ష్వాకునృపులలో నెల్ల సుగుణుడైన
రాముని చరితంబు రమ్యముగను

గీ॥ బుట్టె రామాయణాఖ్య పూజ్యవస్తు
విదియొకమలజుకరుణచే నిట్లుధర్మ
కామముఖ పురుషార్థ సంకలితమగుచు
గానవినుడసూయను పీడిఘనులుబుధులు॥ ౧౦౧

చ॥ సిరులకు నాటపట్టు సురసింధువుచేత నలంకృతంబు సం
సరణ మహార్ణవోత్తరణ సాధిత విష్ణుపదాబ్జ పోతమా
కరము సురత్న రాసుల కగారము విష్ణ్వవతార మూర్తికా
భరణము శేషభోగికిని భారత మీక్షితి భవ్యమంచటన్॥ ౧౦౨

వ అందు,

గీ॥ సవిత్రు సద్వంశ సంజాత సార్వభౌమ
పార్థివోత్తమ పాలిత భాసురంబు
బహుళ ధనధాన్య సంయుక్త భద్రసుఖద
కోసలాభిఖ్య దేశంబు కొమరు మిగిలె॥ ౧౦౩

వ. ఆదేశంబున,

సీ॥ వినతారిమాభద్ర విజయవిలాసమై,
పొలుపొందు వైకుంఠపురముభాతి

వాణీవిలాసైక వైభవో పేతమై,
గననగు సత్యలోకంబు గతిని
గురుబుధ శతమఖ సురభి సుధర్మాది,
కలితమై నాకలోకంబుకరణి
భవ్య కళానిధి భరితమై విబుధాళి,
కలితమై విలసిల్లు గగనమట్లు

గీ॥ సర్వ మంగళా వాసమై, శంకరోచ్చ
సదనమును బోలె, ధననాథు సదనమట్లు
పుణ్య జన సంకులము ధన పూరితంబు
వీర భద్రాలయముపోలె వీరయుతము॥ ౧౦౮

సీ॥ సౌవర్ణ సౌధాళి సర్వాస్త్రయంత్రాళి,
రత్నాపణంబులు రమ్యవనులు
గోపురాట్టాల కగోగణ రథచయ,
సూత మాగధభట శూరవరులు
హృద్యమృదంగాది వాద్యమ్ములు విమాన,
సమమందిరంబులు సర్వసిరులు
ఘనగ భీర పరిఘకామినీ నాటక,
బహుశతఘ్నీశత పటలములును

గీ॥ నిరుపమాన సర్వ కళావి నీతబుధులు
వామదేవాత్రి కౌండిన్య వరమునీంద్ర
సములు విప్రులు రఘురాజ సములు నృపులు
గలిగియుండి రయోధ్యాఖ్య గలుగుపురిని॥ ౧౦౯

క॥ ముక్తా ప్రసూన సంచయ
సక్తంబై పరిమళయుత సరసాచ్ఛపయ

స్పృక్తంబై యలరెడిసువి
భక్త నృపపథములు గలిగి భాసిలుచుండెన్॥ ౧౦౬

వ. మరియు,

సీ॥ బాణంబు వేసిన భంగినిరుజువు లౌ
రాజ మార్గంబులు రహివహింప
గగనంబునొరయుచు గనుపించుసౌధము
ల్గనులకందనిసౌరు గలిగియుండ
సకల భూములలోన సంచరింపగజాలు
బహువిధ రథములు పరిఢవిల్ల
ఇష్ట కష్టంబుల స్పష్టంబుగ నెఱిగి,
ప్రజల బాలించెడి ప్రభులుగలుగ॥

గీ॥ సతతతురగ ఖురక్షుణ్ణ సంపత ద్ర
జశ్శబలిత పార్శ్వస్థిత సాలతతులు
యంత్ర దీపప్రభాక్షిప్త యామినీత
మమలరు నయోధ్యనాపురమానితంబు॥ ౧౦౭

గీ॥ విరజచెంతను వైకుంఠపురముపోలె
సరయుచెంత నయోధ్యాఖ్యపురవరంబు
భద్రవిజయాభి నంద్యవైభవ్యరీతి
శ్రీసమంచితము బుధసంసేవితంబు॥ ౧౦౮

గీ॥ మానవేంద్రుడు గట్టించె మనువుమొదలు
చక్రవర్తులచేగాంచె సరసకీర్తి
యోధులకసాధ్య మగుట నయోధ్యయయ్యె
కోసలుల దేవభూజమై కొమరుమిగిలె॥ ౧౦౯

ఉ॥ సారసమిత్రుఁడాపురిని జిక్కని సోరణగండ్లవెంబడిన్
దూరితకీయ సౌధచయ దుర్భరవైభవ మోహితాత్ముఁడై
వారితవేగుఁడై చిరము వర్తిలెగావున మందయానుఁడై
కారితకర్ముఁడై కుతపకాలమునందున దోఁచుచుండెబో॥ ౧౧౦

సీ॥ తల్లిదండ్రులమాట దాటరుతనయులు
తనయులనువులుబో తండ్రులకును
గురువులు విద్యల గూర్తురు శిష్యుల
శిష్యులు గురువుల సేవజేతు
రబలలు భర్తల సతిభక్తిగొలుతురు
భార్యలవీడరు భర్తలెపుడు
ప్రజల బ్రజలమాడ్కి ప్రభువులు జూతురు
ప్రజలురాజుల భక్తి బాయరెపుడు॥

గీ॥ దైవభక్తులుదాతలు ధర్మరతులు
కార్యకరులును శూరులు కర్మపరులును
జ్ఞాన విజ్ఞానయుక్తులు గానరతులు
దీర్ఘజీవులుగలరందు తీర్థనదులు॥ ౧౧౧

గీ. బాణరహితుని భీతుని బాలులోలు
వంశమునకెల్లనొక్కఁడై వరలువాని
శబ్దవేధ్యుని గొట్టనిశక్తియుతులు
గలిగియొప్పి రయోధ్యాఖ్యగలుపురిని. ౧౧౨

గీ॥ పులులసింగంబుల వరాహపుంజములను
మదముచేతను గర్జిల్లు మహితకరుల
బాహుబలమున మర్దించు బహుసహస్ర
విహారంబుగల వంశమింతగాను॥ ౧౧౩

క॥ కోసల జనపద వాసులు
వాసితమను ధర్మమార్గ వర్తనులగుట
న్నోసములేని విధంబున
భాసిలుచున్నారు పరమ భాగ్యముతోడన్॥ ౧౧౪

ఉ॥ ఆపురినుండువీరులు మహాభుజసారులు గాన కానలో
నేపునసంచరించెడి మదేభ మృగేంద్రుల వ్యాఘ్రకోటులన్
బాపురె బాహులంబొదవి పట్టివధింతురు ఖడ్గసంతతి
న్మాపులమూపులంగలిపి మొత్తుచునుందురు నాకయోధులన్॥ ౧౧౫

గీ॥ విశ్వవిదు లగ్ని కల్పులు వీరవరులు
బహుసహస్ర సంఖ్యాకులు భద్రబలులు
సర్వశస్త్రాస్త్రవేదులు శాస్త్రవిదులు
సంధిముఖ షడ్గుణావళి సారవిదులు॥ ౧౧౬

గీ॥ ఆపురంబునగల యోధు లమితశక్తి
గోపురస్థుల యోధుల గొప్పసేయ
రనవరత లబ్ధ జయలక్ష్మి యనుగమింప
కందరాంతస్థ సింహాళి కరణినుంద్రు॥ ౧౧౭

గీ॥ దేవతాతిథిపూజల దెప్పరముగ
జేయుచుందురు దాతలు శిష్యహితులు
దీర్ఘజీవులు విప్రులు తీర్థకరులు
వేదవేదాంగ విద్యా వివేకయుతులు॥ ౧౧౮

గీ॥ బ్రహ్మముఖులైరి బాహుజుల్భద్రముగను
నూరుజులు బాహుజుల గొల్తు రుత్తమముగ
శూద్రులందరు నిజధర్మ శూరులౌచు
విప్రముఖులను గొల్తురు విశదముగను॥ ౧౧౯

ఉ॥ అందరు ధర్మమార్గరతు లందరు సత్యవచఃప్రసక్తు లం
దందరు సప్తతంతుకరణాతి నివిష్ట మనోభిలాషు లే
యందరు సర్వచేతన శుభావహయోగ్య సమస్త సత్క్రియా
నందితసర్వ సద్బుధులు నవ్యయశస్సిత సర్వదిక్తతుల్॥ ౧౨౦

గీ॥ అట్టి పురవరాధీశుఁడౌ యమలయశుఁడు
దశరథాహ్వయుఁడాఢ్యుఁడు ధర్మవిదుఁడు
ప్రజలలోపల చంద్రుని పగిది నొప్పె
విబుధహితదాయి కువలయ విభవదాయి॥ ౧౨౧

క॥ అమరాధిపు డమరావతి
విమలముగా నేలుపగిది విబుధులు మెచ్చన్
హిమశైలసేతు మధ్యను
సముదృష్టిని మనువుబోలె జక్కఁగ నేలెన్॥ ౧౨౨

సీ॥ దశదిక్కులందును దనరథమునుతోలి
దశరథనామంబు దాల్చినాఁడు
అరువదివేయేండ్లు బరువుగజీవించి
ప్రజలకు హితుఁడౌచు ప్రబలినాఁడు
వాసవాసనమున వాసవుతోఁగూడి
నిర్నిద్రవృత్తిని నిల్చినాఁడు
విబుధలోకమునెల్ల విహితయాగంబుల
దగినపూజలజేసి దనిపినాఁడు

గీ॥ మనువు ద్రొక్కినదారిని మసలినాఁడు
గురుని యనుమతి శిరమున గూర్చినాఁడు
దోర్బలంబున రిపులను ద్రోలినాఁడు
నిఖిలదిక్కుల కీర్తిని నిలపినాఁడు॥ ౧౨౩

ఉ॥ చూచెడి వారికన్నులకు సోముని భంగిని దోచుచుండు గో
రోచన పీత విగ్రహుడు రూపజయంతుడు దూరదర్శి సం
కోచ విహీన పద్మనిభ కోమలనేత్రుడు సింహమధ్యుడా
సేచన కాత్మదర్శనుడు శ్రీకర చారుసు దీర్ఘబాహుడున్॥ ౧౨౪

సీ॥ అత్రస్థుడై యాత్మనతడు కాపాడున
నాతురుడై ధర్మనయము నొందు
నభిలాషలేకయె యర్థమార్జనసేయు
సక్తుడు గాకుండ సౌఖ్యమొందు
జ్ఞానియై మౌనంబు సరసతగాంచును
శక్తుడై క్షాంతిని సంశ్రయించు
శ్లాఘ్యదానముజేసి శ్లాఘా విముఖుడౌను
సహజంబులితనికి సద్గుణములు॥

గీ॥ విషయముల విడనాడు వివేకమహిమ
విద్యలన్నియు నెఱుగును వివిధగతుల
ధర్మమున చిత్తమెప్పుడు దవిలియుండు
కవులబోషించు కళ్యాణ కవితుడగుచు॥ ౧౨౫

క. అధిగత విద్యానిచయుడు
మధితా హిత వీరలోక మానితచర్యుం
డధిగత విబుధవ్రాతుడు
ప్రథితా శ్రిత కామితార్థ ప్రచయప్రదుడున్॥ ౧౨౬

గీ॥ ప్రజలకెంతయొ వినయంబు ప్రబలజేసి
యన్నపానంబులిడి దయ నరసియతడు
తరినిగాపాడి తండ్రియై దనరియుంట
కన్నతండ్రులుజన్మకు కారణములు॥ ౧౨౭

గీ॥ అరయజానువు రోగుల కైనయట్లు
శత్రుడైనను శిష్టుడు సమ్మతుండు
దుష్టుడెప్పుడు త్యాజ్యుడే యిష్టుడైన
పాముగరచిన వ్రేలును బాపునట్లు॥ ౧౨౮

గీ॥ దీర్ఘదర్శియు తేజస్వి ధీరుడాఢ్యు
డతి రథోత్తము డుత్తమ హర్షయుతుడు
సత్యసక్తుడు ధర్మజ్ఞ సత్తముండు
వశిబలాఢ్యుడు రాజర్షి వారితారి॥ ౧౨౯

గీ॥ సకల జనవల్లభుడు మాని సమ్మతుండు
శక్రవైశ్రవణాధికైశ్వర్యయుతుడు
వాని యాకృతి కర్హమా వాని ప్రజ్ఞ
ప్రజ్ఞకర్హాంబు శాస్త్రార్థ పాటవంబు॥ ౧౩౦

గీ॥ అతని పనులెల్ల ఫలముచే నరయవలయు
ప్రాక్తనములైన సంస్కార ప్రచయమట్లు
రాజులందరు మిత్రులై రహినిగొల్వ
ధరణి బాలించె దశరథ ధరణివిభుడు॥ ౧౩౧

క॥ అతనికి మంత్రులు ధీరులు
సతతముసద్ధర్మయుతులు సమయాభిజ్ఞుల్
మతిగురులు దీర్ఘజీవులు
హితచరులెనమండ్రుగలరు హిమవద్ధైర్యుల్॥ ౧౩౨

గీ॥ విజయసిద్ధార్థధృష్టులు వీర్యయుతులు
మంత్రపాలకాశోక సుమంత్రులనగ
నర్థసాధకుడు జయంతుడనగ మంత్రు
లమరియుండిరి గనురెప్ప లమరినట్లు॥ ౧౩౩

వ. అందు,

గీ॥ మంత్రులిద్దరు మాన్యులు మంత్రవిదులు
వామదేవు డరుంధతీ వల్లభుండు
సర్వసత్కార్య సాధక సత్వయుతులు
హితముగాంక్షించు సత్పురోహితులు గురులు॥ ౧౩౪

గీ॥ అలసుయజ్ఞుడు గౌతము డార్యనుతుడు
కాశ్యపుండును జాబాలి కలుషహరులు
వరమృకండజు డాఘ్న్యుడు వరదుడలరు
మహితకాత్యాయ నాభిఖ్యమానితుండు॥ ౧౩౫

వ. వీరందరును,

గీ॥ యజ్ఞముల కార్యసంధాన యంత్రణముల
రాజ్యపాలన విధులను రక్తిగలసి
రాజహితమును కీర్తిని రాజ్యవృద్ధి
గోరిమంత్రంబు జేతురు గోప్యముగను॥ ౧౩౬

వ. ఆదివంశ విశుద్ధుడును పరమధార్మికుడును నిక్ష్వాకుకుల జాతుడును మహావీరుడును సత్యవాదియు నాభాగపౌత్రుడును నజమహారాజపుత్రుడును, నగు దశరథమహారాజు సార్వభౌమ సంపదన్వితుడై యరుంధతీ ప్రాణనాథుని సదుపదేశాను సారంబుగ మధ్యమలోకమును బాలించుచు నయోధ్యాపురమున నమరావతియం దమరాధినాథుని చందంబున సకల విబుధ పరివృతుడై విరాజిల్లుచుండె. అతనికి కౌసల్యయు సుమిత్రయు కైకెయియు యను ముగ్గురు ప్రధాన పత్నులు గలరు. అందు మహిషియు జ్యేష్ఠపత్నియు కౌసల్యయను సతీరత్నము మరియు పంచాశ దధిక శతత్రయ పరిమిత పత్నీ గణంబుగలదు. మహావీరుండగు దశరథ మహారాజు చిరకాలము ధర్మ యుతముగ

రాజ్యపరిపాలనము జేసి సకలభోగ భాగ్యములను భూలోక విజయము నిస్తంద్రిసమజ్ఞయు గలిగి వర్తించుచు దనకు సర్వాభద్రంబులు గలిగియు సంతతిలేని లోపంబునకు మిగులవగచి చేయునదిలోచక నొక దినంబున మంత్రులనందర రప్పించి దనమనోవిచారమును వినిపించె. వారందరును కొంతదడ వాలోచించి చక్కనియుపాయము నరసి దశరథు నవలోకించి "మహారాజ నీవింత విచారించ నక్కరలేదు. నీ వంశంబున నశ్వమేధ యాగం బొనర్చని మహారాజెవ్వరును లేరు నీవును హయమేధమొనర్చుటకు తగిన యోగ్యతగలవాడవు. సర్వ పరికరములు సిద్ధముగ యున్నవి. గాన యశ్వమేధ యాగ మొనర్చుము. దాన సంతతి వడయగలవు. దానిచే లభించని మనోరథమేమియు యుండదు. యితర విచారములువీడి సత్వరంబుగ తత్సంకల్ప మొనర్పు" మని వచించిరి. దశరథ రాజేంద్రు డవ్వాక్యంబులకలరి వారలమన్నించి వారి కందరికిని నిజగృహంబుల కేగ ననుమతి యొసగి దానంతఃపురంబునకేగి దనపత్నుల కీవృత్తాంతము నెరిగించె. అంత సుమంత్రుడు దనరాక నెరిగించి యొక రహస్యభవనంబున దశరథ మహారాజుతోడ విశ్రమించి వినయంబున కేలుమోడ్చి "మహారాజ పురాతనకాలంబున నాదియుగంబున దయాసాగరుండగు సనత్కుమారుండు మహర్షులతోడ గూడి యొకచో విశ్రమించియుండ నేనతివినయంబున జేరి నతులొనర్చి తదాజ్ఞను వహిష్ఠుడనై యుంటిని. అపుడనేకవిషయంబులా మహామహుడు మహర్షులకువచించుచున్న నవలోకించి నీకొక రహస్యమును వచించెదను కడుశ్రద్ధతోడ దానిని వినుమని యిట్లనియె. "విభండక పుత్రుండగు ఋష్యశృంగిసివలన నంగదేశంబునకు గలుగబోవు ననావృష్టిని వారితంబగు పిదప నాఋశ్యశృంగునివలన సూర్యవంశ సంభూతుండగు దశరథునకు పుత్రకామేష్టిచే నపుత్రత్వదోషము పరిహృత

బగునని నాతోడ వచించె. అట్లనె యంగదేశంబునకు గలిగిన యనావృష్టి నివారితమైనదిగాన నీవు నీమిత్రుడగు రోమపాదునిగని ఋష్యశృంగుని గొనితెమ్ము. అతనికరుణ నశ్వమేధానంతరము బుత్రికామేష్టి యొనర్చి పుత్రుల బడయగల" వని వచించెను. అదివిని దశరథుడు సుమంతునవలోకించి యంగదేశమున కనావృష్టి శాంతించిన క్రమమును వచించుమని బలికిన సుమంతు డిట్లని దశరథునకు వక్కాణించె. "మహారాజా యంగదేశమున నొకప్పుడు పన్నెండువత్సరంబులు వర్షంబులేక మహాపీడగలిగి ప్రజలెల్లరు పీడితులైరి. అప్పుడు రోమపాదుండు విద్వజ్జనుల నడిగినవారు వనమునుండి విభండక సుతుఋష్యశృంగు రప్పించి యిట నిలిపిన యీయవగ్రహ దోషము శాంతించునని బలికిరి. యదివిని మంత్రుల నవలోకించిన వారు, రాజేంద్ర! యీ మునిపుత్రుడు లోక జ్ఞానములేక మృగమువలె నడవి చరించుచున్నవాడు గావున నాతని గొనితెచ్చుటకు వారవనితలు యోగ్యలు వారలు తమ చాతుర్య విశేషంబున వాని గొనితెచ్చెదరు.

క. జననాథ లోకమందున
ఘనమగు కార్యంబుసేయ ఘనసాధనముల్
వనితలెయని జనులాడెడి
యనపాయపు వాక్యమిచట నరయగవలయున్. ౧౩౨

క. వనరుహ గర్భుండైనను
వనజాక్షుండైన కృత్తి వాసుండైనన్
వనితల మాయలబడుదురు
గనుకనె కార్యంబుసేయ గలరిట వారల్. ౧౩౩

క. అబలలని వారిదలచకు
సబలలగుచు కార్యమెల్ల సాధింపంగా

పశ్రిబలలుగను భావిపుండి
యబలయె యమృతంబు బంచి యమరులగాచెఁ. ౧౩౯

గీ॥ ఇనుప కచ్చడాల్గట్టు మునీంద్రుడైన
నింతివశుడగు బెంచిన నిరిశ్రివోల
మదన శరములుచూపులు మగువలకును
వారువలపింప వలవనీ వారుగలరె॥ ౧౪౦

క॥ హృదయము నాకర్షింపగ
మదిరాక్షుల జూపుకంటె మరియొకటేలా
హృదయానందము నొసగగ
మదిరాక్షులకంటె గలవె మధురార్థంబుల్॥ ౧౪౧

గీ॥ అట్టివనితలలో నెల్ల నరసిచూడ
వారవనితలు చాతుర్య వారయుతలు
వారలకసాధ్యమగు నది వరలదెచట
వారిదీనిని సాధింప వలతులిపుడు॥ ౩౪౨

గీ॥ వారినిప్పుడె బిలిపించి వనమునకును
వానిదోతేర బంపుము వసుమతీశ
యనగ వినినృపుడప్సరో వనితలట్టి
వారవనితల రప్పించి వనికిబనిచె॥ ౧౪౩

క॥ ఎంతటి కార్యంబిదియని
పంతంబున సాహసించి పడతులు వేగన్
సంతస మొప్పగజేరిరి
వింతవిలాసంబుగాంచి విశ్వముమెచ్చన్॥ ౧౪౪

వ. యిట్లు నడచి నడచి యొక వనంబుచేరి,

క॥ ఆవనము విభండకముని
తావున కొక కొంతమేర తవణ్గిల్లుటచే
భావితముని భయవశమున
నావనమున నిలచిరచట యను వొప్పంగాన్॥ ౧౪౫

క॥ ఆవనమున నావనితలు
భావంబున కార్యసిద్ధి బడయుటకొఱకై
భావించిరి కందర్పుని
పావనపూజా విధానపద్ధతిచేతన్ ౧౪౬

వ. పూజానమాప్త్యనంతరము,

క॥ మునులవలె నక్షమాలిక
ననవరతము బూని నియతినద్భుతమొప్పన్
కనుమూసి జపము జేయుచు
వినుకలి కను కలియులేక వింతగనుండన్॥ ౧౪౭

చ॥ ఘనుడగు ఋష్యశృంగముని గాఢతపోనిధి యోగి భక్తిచే
వనమున నగ్నిపూజనము వాసిగ జేయుచు తండ్రిగొల్చుచున్
వినయము గల్గి వర్తిలుచు విద్యలనెల్లను నేర్చి పూరుషుల్
వనితలటన్న భేదమును వాసినెఱుంగడ దేమి చిత్రమో॥ ౧౪౮

ఉ॥ దైవనియుక్తిచేసి నియతాత్ముడకారణమేగు దెంచియా
పావనమూర్తి వేశ్యలను భావమునందున యోగులంచు సం
భావన జేసి డగ్గరిశుభంబగు మీకు నమస్కరించెదన్
తావకదర్శనంబునను ధన్యులుమామకవంశ్యులిత్తరిన్॥ ౧౪౯

వ. మహాత్ములారా నేను విభండకమునీంద్రుని పుత్త్రుండ ఋష్యశృంగుడనువాడ. ఇచటకు చేరువనుగల మా తపోవనంబునకు మీరలు విచ్చేసి మా వలన నతిథి సత్కారంబు వడసి చన ప్రార్థించు

చున్నాడ. మా జనకుడు విభండకుడు, కార్యాంతరవశంబున నెచటకో బోయియున్నవాడు. మూడు దినంబులు దాటినగాని యాశ్రమ భూమికి రాజాలడు. నన్ను బాలుండని దలచక దయచేసి కృతార్థుని జేయవేడుచున్నవాడనని బలికిన నా వారవనితలు తమ కార్యానుకూలతకు సంతసించి యాతనిని యనేక విధంబుల సన్మానించి తమకు కార్యాంతరములు గలవనియు మరియొకప్పుడు విచ్చేయ గలమనియు ప్రస్తుతము రాజాలమనియు బలికి యతనిచె పునః పునః ప్రార్థితలై యాతని నుడిని యతిక్రమించలేనివారలవలె యభినయించుచు నెట్టకేలకు సమ్మతించి తదనుగమ్యమానలై నర్మవాక్యంబుల బలుకుచు శృంగార రసంబు వెల్లివిరియునటుల బ్రవర్తించుచు కంతువికారం బించుకేని నెరుంగని యాతని హృదయంబున నిదమిత్థంబని యాతడెరుంగని యానంద వికారంబుల నుదయింప జేయుచు ప్రగల్భవాక్యంబుల హావ భావ విలసనంబుల నారేచిత భ్రూచతుర రచనలుగల కటాక్ష విశేషంబుల నతనిహృదయం బావర్జించి వానితోడగూడి తదాశ్రమంబు జేరిరి. అచట నెచట విలోకించినను

సీ॥ గోవులు కొమ్ములగోకుచు నుండగా
పులులు కన్నరమూయు బొలుపుమీర
పులుల చన్గుడవంగబోవును మృగములు
సింగము లేళ్లతో జేరిమెలగు
హరులు గోళ్ళనుగోక హర్షించు గజములు
పాముల లాలించు బభ్రుతతులు
యెనుములు గుర్రము లేకమై యుండును
పిల్లుల నెలుకలు ప్రేమగూడు

గీ॥ సహజ వైరంబు విడనాడె సత్వచయము
పుష్పఫలముల బూనెను భూజదితతి
కనులకెంతయొ హర్షంబు కలిగియుండె
వారవనితల ధైర్యంబు వదలిపోయె॥ ౧౫౦

వ. విభండకాశ్రమమును గణికలు బ్రవేశించి విభండకుడే తెంచిన తమకు ముప్పువాటిల్లునని భీతినొందుచు సత్వరంబుగ దమ కార్యంబు నెరవేర్చుకొనన నెంచుచు దర్శన స్పర్శనంబుల నతనిని తమ నేర్పుకొలది నలరించి యతం డర్పించిన స్వాదుఫలంబులకును జలంబునకు నానందించి సత్కృతలై తమరుగొని తెచ్చిన మధుర భక్ష్యంబులతని కొసగిరి. యతండవి భక్షించి యవిఫలంబులనియు వారుధరించిన చీని చీనాంబరములు వారియాశ్రమ వృక్షంబుల వల్కలంబులనియు, రత్న ఖచితాభరణంబులు పుష్ప విశేషంబులనియు, దలచి యట్టి విచిత్ర వస్తుజనకంబగువారి యాశ్రమం బవలోకించవలెనని మనంబున కోరిక గలవాడయ్యె. అంత గణికలువీణలధరించి హిందోళ వసంతాది రాగ విశేషంబుల శిలలనైన కరగించునటుల నాలపించి యాతని హృదయంబున నానందంబు పూరించి యావర్జకోక్తుల చిత్రచేష్టల నతని నావర్జించి యథోక్త కారుని నొనర్చి మృదుమధుర వచనంబుల మా యాశ్రమంబున కొకసారి విచ్చేయుమని బలికిరి. ఆతండును వారి వాక్యంబుల నతిక్రమింపనేరక తదను గమ్యమానుడయ్యె. అంత వారవనితలు జాగొనర్చిన కార్యంబు చెడునని సత్వరంబుగ నాతనితోడ బయలువెడలి విచిత్రకథల చెప్పుచు మధురగానంబుల నానందింప జేయుచు స్పర్శ నాలింగనాదుల నతిప్రమత్తునిగ నొనర్చి యెంత దవ్వు నడచినదియు నెరుంగకుండజేసి చాలదూరంబు నడిపించి తమ పురప్రాంతంబున నొక యుద్యాన వనమున నివసించి యంగేశ్వరునకు

తమరాక నెరింగించిరి. అంత యంగేశ్వరుండు సపరివారంబుగ నాతని చెంత కేతెంచి బహువిధంబుల సన్మానించి గృహంబునకు గొని తెచ్చి సుముహూర్తమున మనశాంతనిచ్చి పరిణయ మొనర్చి రమ్యసౌధంబున నివసింపజేసె. అంగదేశంబున నా మహాత్ముడు పాదమిడుటతోడనె యనావృష్టి దోషంబు నివారితమయ్యె. పిమ్మట విభండకుడు దన యాశ్రమంబునకు విచ్చేసి యోగదృష్టిని విదిత వృత్తాంతుడై భవితవ్యమునకు బద్ధుడై శాంతించి యూరకుండె. కావున నీవు సత్వరంబుగ నంగదేశాధీశ్వరుగను గొని శాంతాసమేతుండైన ఋష్యశృంగు గొని తెమ్ము సఫలిత మనోరథుండవు గాగలవని సుమంతుడు దశరథ మహారాజునకు విన్నవించిన యా రాజేంద్రు డతని వచనంబుల కలరి యా రాత్రి బుచ్చిమరుదినంబున గురువరుండగు వశిష్ట మహామునికి దన సంకల్పమును వచించి యతనిచేత ననుజ్ఞాతుండై,

క॥ అనఘుడు దశరథు డప్పుడు
ఘనవాహన యుక్తుడగుచు కాంతలతోడన్
మనమున సంతసమందుచు
దనమంత్రులతోడగూడి తద్దయు నడచెన్ ౧౫౧

వ. అంత,

గీ॥ వనములను దాటి నదుల కావలికి నేగి
భూసురాగ్రహారములను పూజ సలిపి
రాజరాజుల సన్మాన రాజినంది
యంగదేశంబు చేరెను హర్షమునను॥ ౧౫౨

వ. సాకేత పురాధీశ్వరుండగు దశరథ రాజేంద్రుని రాక చారుల వలన విని రోమపాదుండు సకల సామంతపురోహితాన్వితుండై యెదు

శేగి సన్మానించి తన పురంబునకు గొని తెచ్చి యర్హ సౌధంబున విడియించి సవినయంబున నిట్లనియె॥

సీ॥ కరముల కమలాళి గలకలనవ్వించు
కమలబంధుని వంశ కలితుడెవడొ
సకల ధర్మంబుల సంపూర్ణముగ నిల్పి
సాకిన మనువంశ జనితుడెవడొ
యిక్ష్వాకు రఘుదిలీపేశుల వలె కీర్తి
బడయగల్గిన రాజభద్రుడెవడొ
దశదిక్కులను దేరు దగినరీతిని దోలి
దశరథ నామంబు దాల్చెనతడు
గీ॥ యతడు మా భాగ్యవశమున నరుగుదెంచె
శాంత జనకుడు శమితారి సర్వవిదుడు
తపసు ఫలియించె తాతలు ధన్యులైరి
కాంక్షితార్థంబులెల్లను గలిగె మాకు॥ ౧౫౩

వ. అని బలికి సకల విధ సత్కారంబుల జరిపి సంతసింప జేసి తన యల్లుండగు ఋష్యశృంగ మహామునీంద్రు నవలోకించి యితండు మనువంశ సంభవుండగు దశరథ రాజేంద్రుడు సాకేతపురాధినాథుడు, శాంతాజనకుడు, నా యందుగల కృపావిశేషంబున శాంతను నా కీత డిచ్చిన వాడు. నేను పెంచి పెద్దదానిని జేసి నీకొసంగితిని. ఇతడు రాజ్య విస్తారమునను వయసునను గూడ మిగుల వృద్ధుడు. పురుహూతవైభవుడు, వశిష్ఠశిష్యుడు, మనకును నితనికిని తరతరంబుల నుండి సఖ్యసంబంధములు గలవు. పూజ్యపాదుడగు నితడేమి గోరి వచ్చెనో దానిని నెరవేర్చి మనము కృతార్థులము గావలెనని వక్కాణించె. అంత కొన్ని దినంబులు,

క॥ ఇష్టకథా లాపంబుల
శిష్టులతోఁ గూడి యతఁడు శిష్యుఁడువోలెన్
మృష్టాన్నాదుల నొసఁగుచు
నిష్టములం దీర్చుచుండె నింపుదలిర్పన్॥ ౧౫౪

వ. అంత నొకదినంబున దశరథుఁడు రోమపాదు నవలోకించి,

క॥ ఆలోక బాధవాదిగ
వాలాయముగాఁగ నేను వాసిగ తుదియై
ప్రాలిన వంశమునిలుపఁగ
ప్రేలెడు సుతుగాంచనేను వ్రేల్చెద క్రతువున్॥ ౧౫౫

క॥ సంతానము లేకుండిన
చింతకు పాల్మాలినేను శీఘ్రము యిటకున్
శాంతాభర్తను వేడఁగ
కాంతలతో వచ్చినాఁడ కార్యార్థుఁడనై॥ ౧౫౬

గీ॥ ఆవశిష్టుని యాజ్ఞనే ననుసరించి
యాదరాసక్తి వచ్చితి నార్యమిత్ర
కార్యభారంబు మిక్కిలి గలదునాకు
వేగ నల్లుని బంపుము వేడ్కఁదోడ॥ ౧౫౭

క॥ ఏలితిని కువలయంబును
పోలితి సంపూర్ణవిజయ శోభాయుక్తిన్
వ్రాలితి సౌఖ్యాంభోనిధి
మేలుగ బుత్రార్థినగుచు మిము గనుగొంటిన్॥ ౧౫౮

క॥ అసురులు జంపగజాలని
యమరారుల జంపగరుణ నమరేశ్వరుడే
తమిదన యాసనమందున
సమముగ నను నిలపెగావె సంతోషమునన్॥ ౧౫౯

వ. అనిబలికి యూరకుండిన యతని సాధువాక్య రచన కానందించి రోమపాదుండు రఘువంశ పావనుండగు దశరథుని తలంపు దన యల్లునకు వినిపించి యంగీకరింపజేసి దశరథు నవలోకించినీ పుత్రికయు నీ యల్లుండును భవదాజ్ఞానుసారము సాకేతపురంబునకు విచ్చేయుచున్న వారు వారింగొని చని నీ యభీష్టంబు నెరవేర్చుకొనుము. నీవుతలంచిన కార్యంబు నిర్విఘ్నంబుగ నెరవేరగలదని వినయంబున బలికెను. దశరథ రాజచంద్రుడు సత్వరంబుగ రోమపాదుని యనుమతిని బయలువెడలి శీఘ్ర గమనంబున సాకేత పురాభిముఖుడై నడుచుచుండె. అంత నయోధ్యాపురంబున శాంతతోడుత ఋష్యశృంగుని గొని దశరథ ధరణీపాలు డేతెంచుచుండుటను,

ఉ॥ దూతలుజెప్ప బౌరులు మృదూక్తుల నొక్కరికొక్క రింపుగా
నాతతమైన పట్టణము నందముగాగ నలంకరింప గా
బ్రీతిని జెప్పుకొంచు దమ ప్రీతికి పాత్రము శాంతనల్లుసిన్
చేతము చల్లగాగనగ చిత్తమునందున గోరెరందరు॥ ౧౬౦

వ. అంతపురం బత్యంత శృంగారంబుగ నలంకరింబడియె. దశరథ నృపాలుడు ప్రమోదాతిశయంబున పురప్రవేశం బొనర్చి రాజమార్గంబున నడుచుచుండె. తత్పురబహిర్వితర్ది కాని కాయంబులుతద్గృహాంకణంబులు, విరచిత కస్తూరీ కర్దమగోముఖ పరిష్కృత విచిత్ర తరంగిత రంగనల్లీ మచర్చికామనోజ్ఞాతి స్థూలముక్తా ఫలమండలీ పాండిత్య రచనావిశేష కాంతంబులు. కలవడంబులు కమనీయ కాంచన దండంబుల బెడంగుల దొంగలిగొను హేమ కల్హారాలంకృతంబులై గగనతల విభ్రాజమానంబులు సప్తభౌమాష్ట భౌమ రమ్య సౌధంబు లుత్తుంగశిఖర సంస్థాపిత వాతపోత సంచాలిత రమణీయకే తుసంతానంబులు నిశాసమయ పరస్పరసంఘర్షణ విశకలిత పరితఃపతిత సరయూనదీ స్థూలాణు జలకణంబులు సంఘుక్షణ

సంలక్ష్యమాణవిష్ణుపదతారకా సముదయోత్ప్రేక్షా వహంబులు రాజమార్గంబులు పార్శ్వద్వయమున ఖాత పత్రఫలశలాటూప లక్షిత కదళీవృక్ష సమంచిత క్రముక స్తంభబంధుర కాయమానలలిత; జల యంత్ర వికీర్యమాణ శీతల జలకణ జాలసంసిక్తా నవరత యాతాయాత తురగ ఖురక్షుణ్ణ పరాగంబులు ప్రతిద్వారంబులు నవరత్న స్యూత చిత్రి తోరణ విరాజితంబులు, నైనేత్ర పర్వంబుగ నలరారు నయోధ్యా పురమతల్లిని గనుచు పౌరులకు దనయందుగల భక్తికి యానందించుచు రాజభవనంబు జేరి యంతఃపుర ప్రవేశం బొనర్చె. పురజనులును రాజ పత్నులును శాంతను తత్ప్రియునిగాంచి, యమందానంద కందళిత హృదయారవిందులైరి. పెద్దలందరును దశరథుని ప్రయత్నంబు సఫలం బగునని దమ మనంబుల నిశ్చయించిరి.

వ. అంత,

క॥ చూతములు పూచి కాచెను
వాతంబులు వీచె పుష్ప వాసనయుక్తిన్
భీతిని బొందిరి పాంథులు
జేతమునంతో సమంద చెలగె వనాళుల్॥ ౧౬౧

గీ॥ చిగురుటాకుల మెక్కుచు చిత్రముగను
కోకిలంబులుగూసెను "కో" యటంచు
బంభరంబులు పూదేనె భవ్యగతిని
యారగించుచునా నందమందుచుండె॥ ౧౬౨

వ. అట్లు వసంతర్తువు సమీపించుట తోడనె దశరథ మహారాజు ఋష్యశృంగు నవలోకించి యిక జాగుచేయక నశ్వమేధ యాగం బాచరింప సంకల్పము చేయించవలెనని కోరెను.

చ॥ పరగ మునీంద్రుడా పలుకు భావమునందున నిల్పి సత్కృపన్
వరతురగంబు వేవిడువు వస్తువులెల్లను సంగ్రహింపు మీ
యరమర లేదు బుత్రులిక నద్భుత వీర్యులు బుట్టివంశము
స్పురగున వృద్ధిజేయుదురు సత్యము బూనెద యాజకత్వమున్॥ ౧౬౩

చ॥ అనవిని సంతసించి నృపు డాదరమొప్ప సుమంత్రు జూచి యా
ఘనుని యరుంధతీ విభుని గర్వ విదూరుల బుత్విగాదులన్
వినయముతోడ నీవె చని విన్నపమొప్పగ జేసి వేగమే
మనమున సంతసం బొదవ మాన్యుల దెమ్మిటకంచు బల్కినన్॥

వ. అతడు సత్వరంబుగ జని,

గీ॥ వామదేవుని కాశ్యపు వరగుణాఢ్యు
నలవశిష్టుని జాబాలి నఖిల విదుని
భూమి సురులను సుయజ్ఞ భూపుకడకు
దెచ్చె నాతడు సద్భక్తి దేటపడగ॥ ౧౬౪

వ. అట్లు జనుదెంచిన దశరథుడు,

చ॥ అతి దృఢభక్తి నామునుల నర్చలొనర్చి మహానుభావులో
మతికుశలుండు రాఘవుడు మాన్యుల కిట్లని బల్కెనింపుగా
సతతము మిమ్ము గొల్చినను సంతతిగల్గ దిదేమి చిత్రమో
సుతులనుగూర్చు సత్క్రతువు సుష్టుగ జేయ ననుగ్రహింపుడీ॥

క॥ సంతానము గలుగమికిని
సంతాపము నొందు నన్ను సంరక్షింపన్
సంతాన మిచ్చు క్రతువును
శాంతావిభుతోడ మీరు జరుపగవలయున్॥ ౧౬౭

క॥ హయమేధము జేయింపుడు
దయ దనయులు గలుగు దాన దప్పదు సుండీ
నయ విదులు మీరు గావున
భయమును దొలగించి గావ భక్తిని గొలుతున్॥ ౧౬౮

చ॥ అనవిని విప్రులందరపు డంచిత లీలనరుంధతీ విభుం
గనుగొన, ఋష్యశృంగముని గాంచి వశిష్ఠుడు సంప్రతించియో
మనుకులవార్ధిసోమ విను మాన్య విభండకసూను సత్కృపన్
తనయులు నీకుగల్గుదురు, తథ్యము పీడుము వేగమేయయున్॥౧౬౯

క॥ సంతతి కలుగగ వలెనని
సంతత సద్భావకలన సాధుల గొలువన్
సంతతి గలుగకయుండును
సంతోషము నొందవయ్య సంతతి గలుగున్॥ ౧౭౦

క॥ నలుగురు తనయుల బొందుము
పలుబలుకులు బలుకనేల భాస్కరవంశ్యా
కలుషములు దొలగిపోయెను
కలుగును భద్రంబులెల్ల గాంక్షలుదీరన్॥ ౧౭౧

క॥ అని పలికిన మునిపలుకులు
విని హర్షమునొంది విభుడు వేడుకతోడన్
దనయులు గలిగినవిధమున
దనమనమున దలచిపొంగె ధన్యుడననుచున్॥ ౧౭౨

క॥ చిత్రాపూర్ణిమ యందున
సత్రార్థముజేసి రాజు సంగ్రహణేష్టిన్
పుత్రావాప్తికి విడిచెను
సత్రాణము యయువుసర్వ సాధనయుక్తిన్॥ ౧౭౩

గీ॥ సకల వస్తువులెల్లను సంగ్రహింప
దగినవారల నియమించె ధరణివిభుడు
కార్యకరులైరి మంత్రులు కార్యవిదులు
విప్రులాతని దీవించి వేగజనిరి॥ ౧౭౪

వ. అశ్వమేధ యాగార్హంబగు తురంగమము మహాసేనా సమన్వితులగు పెక్కండ్రు భువనవిఖ్యాతులగు మహారథికులచే రక్షితంబగుచు స్వేచ్ఛావిహారంబు సల్పుచుండె. విశ్వంభరయందుగలరాజవరు లందరు దమ హృదయంబు లసూయా కలుషితంబులై యున్నను దశరథుని దాడికి నిలువజాలమను భీతిని యశ్వరాజంబు చెంతకొకరైన యేతెంచినవారుగారు సర్వంసహా నంతయు స్వేచ్ఛగ తిరిగి తిరిగి, యయోధ్యానగరమున కేతెంచుచుండ పునర్వసంతము సమీపించు చుండె నంత,

చ॥ అనఘుడు రాజశేఖరుడు హర్ష వివర్ధిత కార్యవేగుడై
వినయముతో వశిష్ఠముని వేడ్కగనుంగొని భక్తియుక్తుడై
ఘనుడవు నీవు నన్గరుణగావగ యజ్ఞధురంబు బూనుమీ
ఘనమగు వాంఛితంబులను గాంచగ చిత్తమున న్దలంపుమీ॥ ౧౭౫

క॥ తాతల తాతల నుండియు
నేతగులము లేక మమ్ము నేలితివయ్యా
యీతరమున నను గావని
హేతువు వచియింపవయ్య హిమవద్ధైర్యా॥ ౧౭౬

క॥ హితుడవు గురుడవు పూజ్యుడ
వతి నిపుణుడ వన్ని పనుల నద్భుత తేజో
యుతుడవు బుత్రావాప్తికి
క్రతుభారము బూని నన్ను గావుము గరుణన్॥ ౧౭౭

వ. అని పలుకు దశరథుని వాక్యములవిని నవ్వుచు వశిష్ఠుడు "రాజేంద్రా, నీవేమియు సంశయింపకుము. నేనిక నీవు చేయబూనిన యశ్వమేధ యాగ భారమునంతయు బూనెదను. నీకేకొదువయు గలుగ నియ్యను. నీవు నిశ్చింతుడవై యుండు" మని బలికి శిల్పులను చిత్రకారులను వర్ధకులను గణకులను స్థపతులను ఖనకులను గాంచి వారి వారికి తగిన పనులు బోధించి సత్వరంబున సరయూత్తర కూలమున యజ్ఞశాలలను పాక గృహంబులు వలయునన్ని నిర్మింపుడు. స్త్రీలు, పురుషులు, బాలురు, విప్రులు, రాజవరులు తదితరులును నివసించదగిన గృహంబు లనేకంబులు దృఢంబులు వాసయోగ్యము లగునట్లు గట్టుడని యాజ్ఞాపించి తదనుకూల సంవిధానంబు లన్నియు వారికి బోధించి వలయు వస్తువులన్నియు తదర్హగృహంబులను నుపను సకల కృత్యంబుల నెరవేర్చను తగినవారిని నియమించి యధికృతుల నవలోకించి,

గీ॥ విప్రవరు లెందరెందరో విటిపట్ల
నుండువారలు రాగల రూర్ఛితముగ
వారు కోరిన వస్తుల వరసతోడ
నిచ్చి తృప్తిని బొందింపు డింపుతోడ॥ ౧౭౫

వ. ఏ వర్ణమువారు విచ్చేసినను వారి వర్ణమునకు తగిన నివాసములు సత్కారములు జరుపవలయును. శాస్త్రవిధుల నావంతయు నతిక్రమించ జనదు. ఎవరికిని లేశమాత్రమైన నవమానించతగదు.

గీ॥ లేని కార్యంబు దీర్పంగ లేయి బగలు
కష్ట మెట్టులైన భరియించ గడగవలయు
సవితృవంశంబు సంతాన స క్తమగుచు
జగము బాలింప జేయగాజాలవలయు॥ ౧౭౬

వ. అని బలికిన వశిష్ఠమహర్షి వాక్యంబుల విని వారు వినయ భయభక్తి శ్రద్ధలు గలవారలై తమకు నియమితములైన పనులన్నియు నిర్వహించిరి యరుంధతీ ప్రాణనాథుడు సుమంత్రు నవలోకించి నీవు సత్వరంబుగ భూలోకంబున గల విశిష్ట బ్రాహ్మణులను రాజవరులను పూజ్యులగు నందరను యజ్ఞ సందర్శనార్థము బిలిపింపుము మఱియు,

క॥ మిథిలా నాథుడు శూరుడు
విధియుక్తముగాగ వేద వేదాంగములం
బుధులెల్ల మెచ్చ నెరుగును
విధిగానీ వేగియతని వేదెమ్మటకున్॥ ౧౮౦

గీ॥ పూర్వసంబంధి యతడౌట పూజ్యతముడు
యాజ్ఞవల్క్యుని శిష్యుడు యజ్ఞవిదుడు
సర్వశాస్త్రార్థవిజ్ఞుడు సర్వసముడు
సత్యవిక్రమ యుక్తుడు సత్యయుతుడు॥ ౧౮౧

వ. మఱియు,

గీ॥ రాజసింహుని మిత్రుడు రాజవరుడు
హితము దెలియును కాశీశుడిద్ధ కీర్తి
యతని గొనితెమ్ము నీవేగి యాదరముగ
నతడు విజ్ఞుడు పరమార్థ మరయువాడు॥ ౧౮౨

చ॥ మనుకుల రాజశేఖరుని మామను కేకయపార్థివేశ్వరు
ఘనముగ జంతు భాషలను కమ్రపురీతి నెరుంగువానిని
ఘనుని సపుత్రు దెచ్చుటకు గట్టిగనీవట కేగు వేగమే
యనఘుడు వృద్ధుడార్యనుతు డాఢ్యుడు బంధువరుండు గావునన్॥

గీ॥ వినయవంతుని విశ్వాసి వేదవిదుని
సకల శాస్త్రార్థవిజ్ఞాను సత్యవాక్యు
బాహుబలమున విఖ్యాతి బడయువాని
రోమపాదుని బిలువుము రూఢిగాను॥ ౧౮౪

క॥ కోసలదేశము నేలెటి
భూసుర పరిపాలనైక భూషితచిత్తున్
వాసిగ గొని తెమ్మిచటికి
భాసురుడగు భానుమంతు భాస్వద్వంశ్యున్॥ ౧౮౫

గీ॥ మగధనాథుని బిలువుము మాన్యుడతడు
దాతలందున ముఖ్యుడు ధన్యతముడు
క్రతువులెన్నియో చేసెను క్రమముగాను
సత్కృతుల జేయదగువాడు సత్యమూర్తి॥ ౧౮౬

సీ॥ సౌరాష్ట్రనాథుల సౌభాగ్యయుక్తుల
తూర్పునుబాలించు దొరలనెల్ల
సౌవీరవిభులను సౌజన్యయుక్తుల
ధనధాన్యసంయుక్తి దనరువారి
దక్షిణంబేలెడి దాక్షిణ్యయుక్తుల
సింధుదేశమునేలు శీలయుతుల
నంతల పొంతల నందర బంధుల
పరివారయుక్తుల పరిచితులను

గీ॥ వీరు వారననేల నీవిశ్వమందు
బిలువదగువారి నందర బిలువబంపు
మఘముజూతురు మఘవుని మఘమునట్లు
సత్కరింతము వారల సర్వగతుల॥ ౧౮౭

క॥ ఎక్కువ తక్కువ లెంచక
మక్కువతో నెందరైన మన్ననతోడన్
చక్కెర ఫలముల మెసవుచు
నొక్క కుటుంబజుల బోల నుంచుము శక్తిన్॥ ౧౮౯

చ॥ అన విని మంత్రి తద్విధిని నంతయు గూర్చి గురూక్తి చొప్పునన్
వినయముతోడ విన్నపము విజ్ఞుడు చేయగ నాలకించి యా
మునియును యజ్ఞవాటికకు మోదముతోడుత బోయిచూచి యా
పనులును వస్తు సంతతులు భవ్యము లౌటను గాంచె మోదమున్॥

క॥ కర్మాంతి కుల గనుగొని
కర్మంబుల నెల్ల బూర్తిగావించుటచే
శర్మంబుల నొందుదు రిక
భర్మంబుల బొందగలరు బహుభంగులుగన్॥ ౧౯౦

వ. అని బలికి సుమంతు నవలోకించి

చ॥ అరమర లేమ దివ్యమును లద్భుత తేజులు రాజపుంగవుల్
కరమను రక్తి భూసురులు కాశ్యపి నుండెడి సర్వమానవుల్
వరగుణు లెందరో యిటకు వచ్చుచు నుండిరి గాన వారలన్
సరసముగాగ సత్కృతుల సర్వవిధంబుల జేయు మింపుగన్॥ ౧౯౧

క॥ అవమాన మించుకేనియు
నవరులలోనైన గాని యమరక యుండన్
సవరణగాగ సపర్యల
వివరముగా జేయవలయు వినయము తోడన్॥ ౧౯౨

క॥ అవమతి యేరికి గలిగిన
నవమానము మనకు గలుగు నపవాదముచే
నవనీశుడొందు కీడు ల
నవహేళన మంది క్రతువు హర్షము దొలచున్॥ ౧౯3

క॥ అని బలుకుచుండ నంతట
ఘనులగు ధాత్రీశు లెల్ల గడు వేగముగా
గనుగొనువారల కెల్లను
మన మలర నయోధ్య జేర మంత్రియు వేగన్॥ ౧౯౪

గీ॥ తగిన విడుదులు జూపించి ధరణిధవుల
క్రమముగాగని సన్మాన గరిమ జరిపి
వారలర్పించు కానుకల్వారిన గొనుచు
నందరిని చాన సంతోషమంద జేసె॥ ౧౯౫

క॥ శేయింబవళ్ళులు రాజులు
హాయిగ జనువెంచుచుండ హర్షముతోడన్
పాయక బూజలదనుపుచు
నాయతనములందునిల్పి యలరగ జేసెన్ ౧౯౬

వ. అంత మానవరాజులు మునిరాజులు ద్విజరాజులు సకల మానవులు తమతమ విడుదుల సుఖముగ నివసించియుండ సర్వజ్ఞుడగు వశిష్టమహర్షి రఘువంశశేఖరుండగు దశరథు నవలోకించి,

చ॥ సకల రసాధి నాథులు భవన్మహితాజ్ఞ శిరంబులందునన్
వికసితపుష్పమాలికల వేడ్క ధరించిన రీతి దాల్చుచున్
సకలసువర్ణసంతతుల జక్కని తేరుల వారణాళులన్
ప్రకట సువర్ణజాలయుత భర్మఘటంబుల వస్త్ర భూషలన్॥ ౧౯౭

గీ॥ గొనుచు భూలోక దేవేంద్రు గొలువనిన్ను
భక్తి నేతెంచియున్నారు భవ్యులెల్ల
వారినందరి బూజించి వసతులెల్ల
నేర్పరించితి మెచ్చిరి యేకరీతి॥ ౧౯౮

క॥ యజ్ఞీయములను గూర్చిరి
యజ్ఞాయతనంబులందు యజ్వలుబాగడఁగ
యజ్ఞము సంకల్పించుము
యజ్ఞాయతనంబు నీకు యాతవ్యమికన్॥ ౧౯౯

గీ॥ అనువశిష్టముని విభండ కాత్మజాతు
వాక్య సుధగ్రోలి యానంద వార్ధిమునిగి
స్వస్తివాదన ముఖరుల సర్వవిదుల
విప్రముఖ్యులతోఁగూడి వేడ్కఁ వెడలి॥ ౨౦౦

క॥ శుభదివసతార లందున
శుభవాద్యము లెల్లమ్రోగ శోభాస్వితుడై
శుభవస్తు వితతి దోడ్కొని
విభవాధికుడైన రాజు వెటలెను వేగన్॥ ౨౦౧

చ॥ అటజని కాంచె భూమివిభు డంబరచుంబి గృహోత్తమంబులన్
పటుతర సర్వవస్తువులొ భావుకమానస కల్పితంబులో
దిటముగ యోగజాతములొ దివ్యములో యన నొప్పువాటినిన్
పటుతరయోగ నిష్ఠులను భవ్యుల విప్రుల బ్రహ్మవేత్తలన్॥ ౨౦౨

చ॥ సవనముదీర్ప సద్విధిని సద్విజముఖ్యులు ఋశ్యశృంగునిన్
శివము వశిష్ట సంయముని శీఘ్రము ముందర నిల్పి ధీరులై
యవసరమైన వస్తుతతులన్నియు జేర్చి సుఖోపవిష్టులై
యవిరళ మంత్రజాలముల నవ్యయలీల నొనర్చి రందరున్ ౨౦౩

వ. అప్పుడు,

సీ॥ సకలదేశంబుల సంచారమొనరించు
హయమును బట్టెడి యతడెలేడు

స్వేచ్ఛగ దిరుగుచు స్వేచ్ఛగ దినుచును
క్రమముగ సాకేతగామియయ్యె
తిరుగవసంతంబు తీరుగ నేతెంచ
రక్షకులెల్లరు రమ్యముగను
హయముతో జేరిరి హాయిగాగను వేగ
రథకారగృహమున రాటగట్టి

గీ॥ రశ్వవరమును బ్రహ్మాదులమిత నియతి
దానిపదముల నాల్గింట ధర్మమొసగి
హోమమునుజేసి రారాత్రి హోతలెల్ల
శాస్త్రములనెల్ల నెరిగిన శాంతమతులు॥ ౨౦౮

వ. పిమ్మట బ్రహ్మయగు ఋష్యశృంగుడు మొదలగు నలుగురు ఋత్విక్కులు హయమేధాశ్వమును యాగశాల యందశ్వస్థవ్రజమున బంధించిరి. వేదపారగులు వేదము మీమాంసను కల్పసూత్రముల ననుసరించి యథాయోగ్యములగు వైశ్వదేవాదికము నాచరించిరి. పిదప ప్రవర్గ్య బ్రాహ్మణోక్త ప్రవర్గ్యమును, నిష్టి విశేషమును, నుపసదమును సాంప్రదాయ సిద్ధములగు నధికకర్మలను జేసిరి. ప్రాతస్సవన మాధ్యందిన సవన తృతీయసవనముల నాచరించిరి. ఐంద్రమింద్రునికొరకు నివ్వబడినది. సోమరాజు స్తోత్రశస్త్రములచే స్తుతిచేయబడెను. సర్వ హోమాదికములు, మంత్రయుక్తములు, క్షేమయుక్తములు, నిర్విఘ్నములై ఒప్పినవి.

చ॥ స్ఖలితములేక హోమమును సద్విధిజేసిరి సర్వతంత్రముల్
వెలసెను మంత్రయుక్తముగ వేడబ మేమియు లేదువిఘ్నము
ల్గలగవు సర్వమానవులు గాంచిరి తృప్తిని భోజనాళిలో
నలయికడప్పి యాకలియు నందినవాడటలేడు కోటిలోన్ ౨౦౯

ఉ॥ అందరు సర్వవేదవిదులందరు వందల మీరు శిష్యులం
బొందుగ నేలివిద్యలను బూర్ణముగాగను నేర్పువారలే
యందరు సర్వయజ్ఞముల నద్భుత తత్వ మెరుంగువారలే
యందరు బ్రహ్మతత్వవిదు లందరు యోగవిదగ్రగణ్యులే॥ ౨౦౬

ఉ॥ కూరలు సన్నయన్నములు కోరిన భక్ష్యము లాజ్యసూపముల్
సారెకు పచ్చడు ల్దధియు జక్కగ పంక్తుల వెంటవడ్డనల్
పారులు జేయుచుండగను బారులు దీర్చి యనేక కోటుల
వ్వారిగ సర్వమానవులు వారని ప్రేమ భుజించి రొప్పుగన్॥ ౨౦౭

క॥ ఆదశరథ యజ్ఞంబున
వేదంబులు రానివాడు వెదకిన యొకడున్
మోదముతోడుత గాంచగ
నాదట లేడయ్యె యధికులచ్చటి విప్రుల్॥ ౨౦౮

ఉ॥ వీరలు వారలంచనుచు వేరుగ జెప్పగ నేల యందరుం
జేరల గార నాజ్యములు జెప్పగ శక్యము గాని భక్ష్యముల్
వారని యన్నపానములు వల్చిన పప్పులు లేహ్యచోష్యము
లుబ్బారిగ ముక్కుబంటిగను బొజ్జల నింపిరి తేన్చిరందరున్॥ ౨౦౯

క॥ పాచకులు నూతనంబగు
యోచనచే మునుల మిగులు యోగముచేతన్
ధీచతురత సమకూర్చిరి
యీ చతురత్వంబు గలదె యెచ్చట జగతిన్॥ ౨౧౦

గీ॥ వలదు సూపంబు దుగ్ధంబు వలదు దధియు
వలదు ఖాద్యంబు భక్ష్యంబు వలదు ఘృతము
పొట్టబరువెక్క దినలేము పూర్ణతృప్తి
నందినారము చాలు మాకన్న మికను॥ ౨౧౧

గీ॥ ఎట్లు జేసిరో పాకంబు లెవని కెఱుక
యెన్న డెరుగని రుచి చేత నేపుమిగిలె
దినుచు దినలేక విడలేక దేన్చి దేన్చి
లొట్ట లిడుచుండిరందరు లోలులగుచు॥ ౨౧౨

గీ॥ ఆశ మిక్కిలి యధికమై యలవరింప
విస్తరాకుల విడలేక వివిధజనులు
బహువిధాన్నము పానము బరము ప్రీతి
గనుల భక్షించుచుండిరి కాంక్షచేత॥ ౨౧౩

క॥ నలపాక మొకటి భూమిని
వలతులచే జెప్పబడును వరమని మిగులన్
నలపాక రుచిని మించిన
యల రుచి గల దిందటంచు ననిరి యభిజ్ఞుల్ ౨౧౪

క॥ కుడువంగ లేక విస్తరి
విడువంగా లేక రుచికి వేడుక బడియా
యడియాస వదలనేరక
నడియాడెడి మనసుతోడ నరులుండిరటన్॥ ౨౧౫

క॥ నానాదేశాగతులగు
మానవతీ మనుజ తతులు మధు రుచిరములౌ
పానాన్నంబుల మెక్కుచు
నానాగతి జేసినారు నవ్యస్తుతులన్॥ ౨౧౬

శా॥ భద్రంబర్థి జనాళి కల్పకతరో భాస్వత్ప్రతాప ప్రభో
ఛిద్రంబించుక లేక నీ క్రతువు వే శ్రీదంబ శీఘ్రంబయా
భద్రానందము నొందినారము మహాభవ్యుండ వీవెప్పుడున్
మాద్రిస్మీరితివయ్య సర్వవిధుల న్మాన్యర్షులం గొల్చుటన్॥ ౨౧౭

గీ॥ ఎట్లు జేసిరో పాకంబు లెవని కెఁుక
యెన్నడెరుగని రుచి చేత నేపుమిగిలె
దినుచు దినలేక విడలేక దేన్చి దేన్చి
లొట్ట లిడుచుండిరందరు లోలులగుచు॥ ౨౧౨

గీ॥ ఆశ మిక్కిలి యధికమై యలవరింప
విస్తరాకుల విడలేక వివిధజనులు
బహువిధాన్నము పానము బరము ప్రీతి
గనుల భక్షించుచుండిరి కాంక్షచేత॥ ౨౧౩

క॥ నలపాక మొకటి భూమిని
వలతులచే జెప్పబడును వరమని మిగులన్
నలపాక రుచిని మించిన
యల రుచి గల దిందటంచు ననిరి యభిజ్ఞుల్ ౨౧౪

క॥ కుడువంగ లేక విస్తరి
విడువంగా లేక రుచికి వేడుక బడియాం
యడియాస వదలనేరక
నడియాడెడి మనసుతోడ నరులుండిరటన్॥ ౨౧౫

క॥ నానాదేశాగతులగు
మానవతీ మనుజ తతులు మధు రుచిరములౌ
పానాన్నంబుల మెక్కుచు
నానాగతి జేసినారు నవ్యస్తుతులన్॥ ౨౧౬

శా॥ భద్రంబక్థి జనాళి కల్పకతరో భాస్వత్ప్రతాప ప్రభో
ఛిద్రంబించుక లేక నీ క్రతువు వే శ్రీదంబ శీఘ్రంబయా
భద్రానందము నొందినారము మహాభవ్యుండ వీవెప్పుడున్
మాద్రిన్స్మరితివయ్యా సర్వవిధుల న్మాన్యర్షులం గొల్చుటన్॥ ౨౧౭

గారవేదియందుపధానంబు జేసిన యది స్వర్ణగర్భంబై స్వర్ణపక్షంబై యధోదృష్టిగలదై ప్రాఙ్ముఖంబై యష్టాదశ ప్రస్తారాత్మకమై ప్రసారితపక్ష పుచ్ఛములుగల గరుడాకృతిగలిగి యొప్పుచుండె. పూర్వోక్తయూపంబులందు యింద్రాది దేవతలనుద్దేశించి గ్రామ్యపశువితతి బంధించిరి. ఆరోకములయందు సూకర పన్నగ పతత్రిప్రముఖారణ్య జంతువుల నిలిపి బంధించిరి. ఇందశక్యములగు సర్పాదులు పంజరముల బంధించ బడినవి. ఇందు పర్యగ్నికృతములైన యారణ్యకముల విసర్జించిరి. యూపముల బంధితములగు గ్రామ్యములు, త్రిశతములు, అవి శామిత్రకర్మోపయుక్తములు. అశ్వమేధమున పశుసంఖ్య పంచశతైకోన వింశతి, అశ్వరత్నము నియతమైయున్నయది. అప్పుడు శామిత్రస్థానమున యాగీయ హయరత్నమును గూర్మాది జలచరంబులను గ్రామ్య పశుజాతమును విశసనార్థమాయత్తపరిచిరి యూపనిబద్ధములగు మున్నూరు ప్రధాన పశువులను సర్వరత్నవిభూషితమగు హయరత్నమును విశసించిరి. కౌసల్యాది రాజపత్నులు వావాత పరివృత్తిమహిషులు, శామిత్రస్థానమున మృతినిబొందిన హయముచెంతకేతెంచి సవ్యాపసవ్యంబుగ వేదోక్త క్రమంబున పరిచరించి నిరవధిక శ్రద్ధచేత సౌవర్ణములగు సూదుల మూటిచేత నశ్వమున కసిపథంబులు కల్పించిరి. అంత మహాపతివ్రతాతిలకమగు కౌసల్య ధర్మసిద్ధివడయ మృతతురగ శరీర స్వర్శకు జుగుప్సాయత్తచిత్తగాక నయ్యశ్వంబుతోడ నొకరాత్రినివసించె. యపుడు తత్కాల దక్షిణకుగాను దశరథునివలన మహిషిని బ్రహ్మయు వావాతనుహోతయు పరివృత్తి నుద్గాతయు పాలాకలిని యధ్వర్యుడు క్రమంబున పరిగ్రహించి భర్తయుంబోలె హస్తగ్రహణంబొనర్చిరి. దశరథునివలన ప్రతినిధి ద్రవ్యంబుగొని వారల గ్రమ్మరనాభూపాలతిలకున కొసంగిరి. అంత నధ్వర్యుడు హయవపనాకర్షించి నియమిత

సర్వేంద్రియుడై యగ్నియందు శ్రపణంబుగావించి వేదోక్తవిధుల హోమమును జేసినవాడయ్యెను.

గీ॥ ధర్మములనెల్ల నెఱిగిన దశరథేంద్రు
డొప్పుచున్నట్టి యవ్వపా హోమధూమ
గంధ మాఘ్రాణ మొనరించి కలుషవితతి
యంతయునుబోవ మిగుల కృతార్థుడయ్యె॥ ౨౨౦

గీ॥ పదియాఱ్వురు ఋత్విజు ల్పదిలముగను
వాజియంగంబులన్నియు వహ్నియందు
పచనమొనరించి వేల్చిరి పరమనియతి
యగ్నియందున తచ్ఛేషమర్థికిడిరి॥ ౨౨౧

గీ॥ అన్యపశువుల వపవేల్చ నగ్నియందు
ప్లక్షశాఖను పెట్టుట బరమనియతి
అశ్వమేధాశ్వ వపవేల్చ యగ్నియందు
వైతసకటంబు గ్రాహ్యంబు వైదికముగ॥ ౨౨౨

వ. నాశ్వస్యవపా విద్యత అను సూత్రమువలన నశ్వమునకు వపయుండదు. వపాస్థానీయ్యమగు తేజినినియనగా చంద్రాఖ్యమేదస్సు వపాస్థానమున గ్రహింతురు. అశ్వమేధము బహుదినసాధ్యమై నందు ప్రధానదినములు మూడు. చతుష్టోమాత్మకంబగు జ్యోతిష్టోమంబు ప్రథమాహము, ఉక్థ్యంబు ద్వితీయాహము; అతిరాత్రము తృతీయాహము. ఇట్లశ్వమేధము సంపూర్తిగావించి శాస్త్రాంతర దర్శనమువలన విహితములయిన యితరయజ్ఞములను అశ్వమేధాంగభూతములు జ్యోతిష్టోమా యురతిరాత్రి ద్వయాప్తోర్యామాభిజిద్విశ్వజిత్తులను నారు యజ్ఞములను గావించె. నంత దశరథరాజేంద్రుడు యాగదక్షిణల నివ్వదలపెట్టె.

సీ॥ ప్రాగ్దిక్కుహోతకు బ్రహ్మకు యామ్యంబు
పశ్చిమ మధ్వర్య పాదునకును
నుత్తరముద్గాత కుత్తమకీర్తిని
ధరణి యంతయునిచ్చె ధరణివిభుడు
తాపసులప్పుడు ధరణినాథునిగాంచి
వనవాసులము మాకు వసుధయేల
క్రియముకు నీకిడ్డై ఛాయపర్చితిమయ్య
కొనవయ్య వేగమే కోర్కెలిచ్చి
గీ॥ యావులొక కొన్ని బంగారమదియు కొంత
రత్నములుకొన్ని దయచేసి రాజరాజ
నీవెయేలుము భూమిని నియతముగను
సత్యధర్మానువర్తివై శాశ్వతముగ॥ ౧౧౩

ఉ॥ కోరినకోర్కె లిచ్చుటయె కోటిగుణంబులు విప్రకోటికిన్
పారులుభూమినేలుదురె పార్థివలోకము భూమిలోకమున్
సారస మిత్రవంశభవ చారువిలాసముతోడ నేలుమీ
వారనిప్రేమ నీసుతులు వారిరినేలుదురయ్య నీవలెన్॥ ౧౧౪

మ॥ ఒల్లముభూమి నేలుటకు నొల్లముపొట్టకు మించుభాగ్యముల్
పొల్లులు బల్కువారలమె పోషణజేసెద వీవెమమ్మలన్
కొల్లగ సొమ్ములేల నిడుకొంత సువర్ణము కొన్ని రత్నముల్
మొల్లములైన గోవులను మోదము నొందెదమయ్య భూవరా॥

మ॥ అను చిల్లాడిన విప్రవాక్యముల కల్లాగాక యంచానృపుం
డనువా గోవులగోటిసంఖ్య శతకోట్యుత్తమ స్వర్ణముల్
ఘనహూప్యంబులు నాల్గురెట్లిడగ కార్యజ్ఞులౌ ఋత్విజుల్
గొనియర్పింప గురుండు బ్రహ్మయును చేకొంచప్పుడే వారికిన్॥ ౧౧౫

గీ॥ భాగముల బంచి శాస్త్రోక్త భవ్యరీతి
నెవరిభాగంబు వారికి నివ్వగానె
వారుమిక్కిలి తృప్తులై వరుసతోడ
ననిరి "తృప్తాస్మ" యనరాజు హర్షమొందె॥ ౨౨౭

మ॥ క్రమవీక్షా పరతంత్రులైన ప్రజలన్నారుణ్యా మేపారగా
నతిమూల్యోత్తమ వస్త్రసంఘముల సర్వాభీష్ట దానంబులన్
మితిలేనట్టి సువర్ణ రూప్యముల నెమ్మిన్నంకణౌఘంబులన్
ప్రతిలేనట్టి ప్రశస్తసన్మణుల సంభావించె రాజందరన్॥ ౨౨౮

మ॥ ఘనదానంబుల నెల్ల వారలను సత్కారంబులన్జేయుచున్
వినయం బొప్పగ జేరి భక్తివశుడై విశ్వాస పూర్వంబుగా
ననువొప్పంగ వినమ్రుడై నిలువగా నార్యు ల్కృపాదృష్టిచే
గనుమీ భద్రములంచు బల్కిరి నృపున్గాఢాను రక్తాత్ములై॥ ౨౨౯

వ. మరియును,

గీ॥ అభిమతార్థము సిద్ధించు నఖిలనాథ
రాజశేఖర రాఘవ రాజరాజ
యనుచు విప్రులు దీవించ నవనివిభుడు
వారి కర్పించె దండంబు వరసతోడ॥ ౨౩౦

వ. అంత దశరథ మేదినీకాంతుండు విభండకసూనునిం గనుంగొని వశిష్ఠానుమతంబున నిట్లనియె,

చ॥ మిహిరుడు మాకులపూరుషుడు మిత్రుడు మాకు నరుంధతీశ్వరుం
డహితుడులేడు లోకమున నధ్వరమిట్టుల దీర్చినారుగా
విహితమువంశవర్ధనము విజ్ఞులు మీరలు వేడుచుండితిన్
రహిగరుణాకటాక్షమున రాఘవ వంశము నిల్పు బూనుడీ॥

చ॥ అరువది వేల వత్సరము లద్భుత వేగము తోడ బోయె నా
కరయగ నాత్మ జాతు డొకడైనను గల్గ డిదేమి చిత్రమో
పరమ దయాంతరంగ! యిక భవ్య కటాక్షముతోడ సూనులన్
స్థిరముగ గూర్చు మార్గమును తీరుగ ద్రొక్కి యనుగ్రహింపవే॥

గీ॥ మనుదిలీప రఘువులను మదిని దలచి
నాదు వృత్తంబు దలచక నవ్యమగుట
వారి వంశంబు నిలుపుము వరద! నీవు
మదిని దలచిన వన్నియు మహిని గలుగు॥ ౨౩౩

క॥ కులవర్ధనులగు సూనుల
గలిగింపగ నీవె కాక గలరే యితరుల్
లలి నన్ను ధన్యు జేయగ
దలపుము నీవనిన మునియు తద్దయు బలికెన్॥ ౨౩౪

క॥ కులవర్ధనులగు బుత్రులు
నలుగురు గలుగుదురు నీకు నరనుత వినుమా
సలిపెద నిష్టిని వేగమె
గలకాలము చింతలేక గడపెద వింకన్॥ ౨౩౫

క॥ కలదొక యిష్టియు వినుమీ
వలనొప్పగ జేయ దాన వరసుతచయమున్
గలుగును గావున నిప్పుడె
సలుపంగావలయు దాని చతురత యనినన్॥ ౨౩౬

కం॥ మునివాక్యము విని మోదము
గనిభక్తిని గురునితోడ గడువడి బలికెన్
మనమున దీనిని దలచుము
తనయుల దయసేయ నీవు త్వరపడవలయున్॥ ౨౩౭

క॥ మీరిరువురు యీభారము
ధీరతబూనంగవలయు ధీయుతులారా
కారణ మెఱిగినవారలు
వేరుగనిట్లుండనేల వేబూనుడికన్॥ ౨౩౮

చ॥ అనవిని వారలిద్దరపు డాదర మొప్ప నధర్వణంబు నం
దునగల మంత్రతంత్రముల దూర్ణమ యిప్టిని జేయుచుండగా
నినకులు యజ్ఞభాగముల కింపుగ జేరిన దేవతావరుల్
ఘనుని సరోజజాతుగని గ్రక్కున జేరి వచించిరొప్పగన్॥ ౨౩౯

చ॥ వరములగోర లేదనవు వారిజసంభవ దానరావణుం
డరమర లేకనిర్జరుల నందరగెల్చి సమస్తబాధలం
బరపుచు నున్నవాడు భయభావనచే శరణంబు వేడగా
కరమనురక్తిచేరితిమి గావగదే శరణార్థులన్మమున్॥ ౨౪౦

ఉ॥ పారులజంపినాడు పరభామల మిక్కిలిబొందినాడు గా
కూ్రిరుడు ధర్మదూరుడును గోవుల సాధుల గూలదన్ను వా
డారని చిచ్చుమాకత డనార్యుడు నీదయునిట్లునుండెదాన్
కారణమేమిలేక గడుగారియబెట్టెను సర్వభంగులన్॥ ౨౪౧

ఉ॥ వానికి నింద్రుడోడెనిక వహ్ని గతించకింపనేల నా
భానుసుతుండుబారె బసిబాలుని భంగిని డాగెదైత్యు డు
న్మానినియమ్యొపాశి మతిమంతుడు వాయువు మందగించె నీ
దీనునిగాంచుమీ ధనదుదీవ్రత శంకరునాశ్రయించెబో॥ ౨౪౨

సీ॥ తపనుడతనిపజ్జ తగినట్లునడచును
గాలివిసరబోడు గంధవహుడు
పారిజాతంబుల భయమున బుచ్చుచు
శక్రుడు సేవల జరుపుచుండు

సురవరులందరు సురటీలు వేయుదు
రమర మునులతని నాశ్రయింతు
త్రైలోకమందైన నెదురించగలవాని
గనులజూడగ లేదు కమలనాభ
గీ॥ వాని బరిమార్చు మార్గంబు వలుక వేమి
పరులమా? మేము నీపద భక్తియుతుల
మేలగావవు! మము నిట్టులేల నేచ
సాధుజన బాధజూచుట సంతసంబె॥ ౨౮౩

క॥ రావణు డెవ్వనిచేతను
చావగ నున్నాడొ వాని సరగున చెప్పుమా
గావగ లోకుల నెంచుము
తావక వరదాన మహిమ దలపగ వశమా॥ ౨౮౪

సీ॥ నిర్జరులిటు వేడ నీరజ జాతుడు
దేవతా తతితోడ దేటగాను
వరముగోరెడు వేళ కరమనురక్తిని
గంధర్వదైతేయ గరుడ యక్ష
దానవరాక్షస దైత్యేంద్రుల వలన
మరణంబు లేకుండ మమ్ముగోరె
నరుల వానరులను పరగగోరగ లేదు
నరవానరులచేత నాశమొందు
గీ॥ పరులు జంపగ లేరని బలుకగానె
యమరులందరు సంతోషమంది మిగుల
మునులతోగూడి మంతనములను జేసి
రక్షకాపేక్షులై యుండ రభసముగను ॥ ౨౮౫

వ. శ్రియఃపతే సర్వేశ్వర సర్వస్వతంత్ర సర్వాంతర్యామిన్ సర్గస్థితి సంహారకారణా ఖిలహేయప్రత్యనీకకళ్యాణ గుణమహోదధే ఆది మధ్యాంతరహిత శ్రీవైకుంఠనికేతన శ్రీవత్సలాంఛనధర శ్రీభూనీళా పరిచరితపాదయుగళ సర్వశేషిన్ సర్వనియామక భక్తావనదీక్షిత భక్త సులభ భక్తపరతంత్ర భక్తాభీష్టప్రద ఖలవనదావదహన దానవాంతక నమస్తే నమస్తే శతకృత్వస్సహస్రకృత్వః॥

సుగంధి॥ మమ్ముఁగావు దేవదేవ మానసేశ వేగమే
తెమ్ముఁపాదయుగ్మ మీశ తేటగాగ గొల్వగా
నమ్ముఁమీ దయానిధే ఘనార్తిచే సుభీతిచే
మిమ్ముఁ జేరగావవేమి మేలుగూర్పు సత్కృపన్॥ ౨౫౦

క॥ రావణుడు వరమదంబున
దానవయూథంబుతోడ దశదిగ్వనితా
భావము దూలగజేసెను
తావకజని చేతవాని దగగూల్చుమికన్॥ ౨౫౧

చ॥ శరణనివేడువారలకు సర్వశుభంబులగూర్చు దీక్షచే
వరలెదవంచు వేదములె బల్కుట తెల్లముగాన నెప్పుడున్
కరములుమోడ్చి నీచరణకంజయుగంబుల నాత్మగొల్చుమా
కరయగరావణాసురుడు కష్టపరిస్థితిగూర్చె గావవే॥ ౨౫౨

ఉ॥ ఊహయొనర్పడో యతిశయోక్తులకెక్కడ నడ్డులేక నో
సాహసమిట్లుజేయుచును సాధులనేచగ దుష్టరాక్షస
వ్యూహమువృద్ధిజేయుటకు వ్యుత్క్రమదుష్ట వరంబులిచ్చి య
వ్యాహతిచేత నీసుతుడు వ్యక్తమునీకృప నిట్లుజేసెడిన్॥ ౨౫౩

గీ॥ ముక్కుమూసినమాత్రాన మూర్ఖులైన
వారికిచ్చును వరములు వనజభవుడు

మూడుజగములు దుఃఖాబ్ధిముఁ నిగిపోవు
దిద్దుబాటును జేయంగ దిక్కు నీవు॥ ౨౫౪

గీ॥ గొప్పవానికిగలిగిన కొడుకుగాన
దాసులందరగాచుట ధర్మమగును
యిట్టిదుష్టులచేమమ్ము నేచదగునె
గావుమిప్పుడేకమలాక్ష గరుణతోడ॥ ౨౫౫

సీ॥ మునులెప్పు డడవిలో ముక్కు మూయగరాదు
దేవత లెక్కడ దిరుగరాదు
యక్షులెక్కడనైన నక్షుల బడరాదు
తెరగంటి వనితలే తేరరాదు
గంధర్వగానంబు కర్ణంబు సోకరాదు
నందనం బరానదు నత విధేయ
సురలు హావిస్సుల సొరగూడ దెప్పుడు
వజ్రియెక్కడి కేగ వలనుపడదు

గీ॥ యేమి జెప్పుదుమో యయ్య! యిట్టి కష్ట
నష్టములతోడ నీకీతి నవయుచున్న
మమ్ము గావంగ దలచుము మనసునందు
నీవె పరగతి మాకెల్ల నిత్య విభవ॥ ౨౫౬

క॥ అరి మర్దన మొనరింపగ
పరమాత్ముడవైన నీవె పరమాప్తుడవై
నర వేషధారివగు మిక
శరణార్థుల మమ్ము గావ శతధృతి జనకా॥ ౨౫౭

చ॥ అడజడిబల్కె ధాత వరమద్ధికి నిచ్చితి మందబుద్ధినై
పుడమిని నాకలోకమును పూర్ణముగాగను బుగ్గిసేయగా

గడగెను వాని ద్రుంచుటకు కాశ్యపి బుట్టి కకుత్స్థవంశమున్
కడువడిగావ గావలెను కంజదళాక్ష! కరంబు మోడ్చెదన్॥ ౨౫౮

ఉ॥ ఓనలినాక్ష! నన్గరుణ నోమగ నెంచెద వేని వేగమే
మానవ జన్మ మెత్తి మటుమాయలమారిని రావణాసురున్
సూనులతోడ ద్రుంచి రవిసూనుని లోకము జూడ బంపుమీ
భానుకులంబు నీజనికి భాజనమై తగియుండె నీతరిన్॥ ౨౫౯

చ॥ అనవిని శంకరుండనియె నచ్యుత విన్నప మాలకించు మీ
ఘనుడితడిష్టి నీకరుణ గాంచ సుతాళిని బొందజేసె నీ
వనితర లభ్యమా జనిని యద్భుత మీతని భార్యలందునన్
గనగ ననుగ్రహింపు మిక కాంచనచేల జగంబు గావగన్॥ ౨౬౦

చ॥ మునులు వినమ్రులై హరికి మూర్ఖులు దైత్యులు మమ్ముసర్వదా
ఘనమగురీతి బాధలను కాననమందున బెట్టిరార్పటి
న్మనమున శంకలేక సుసమాధి నివిష్టుల గూల్చి రుగ్రులై
యనయము యజ్ఞవిఘ్నముల నజ్ఞత జేసిరి వాని గూల్పవే॥ ౨౬౧

గీ॥ తార్క్ష్యవాహన దశరథ తరుణులందు
సుతుడవైబుట్టి రావణు సుతులతోడ
వేగకడతేర్చవలయును వేదవేద్య
మాకు శరణంబ వగుమయ్య మాన్యచరిత॥ ౨౬౨

చ॥ అనవిని సర్వరక్షకుడు హర్షముతో నుత పద్మజాదులన్
గనుగొని భీతినొందకుడు కాశ్యపిబుట్టుదు మానవాకృతిం
దనుజుల రావణాసురుని తత్సుతుల న్దది ముట్టగూల్చెదం
మనమున శంకవీడుడిక మంచిగగల్గుసుఖంబు మీకికన్॥ ౨౬౩

గీ॥ అభయమిచ్చితి భయమేల నమరులార
సకల శుభములబొందుచు స్వర్గమందు

గడగెను వాని ద్రుంచుటకు కాశ్యపి బుట్టి కకుత్థ్సవంశమున్
కడువడిగావ గావలెను కంజదళాక్షు! కరంబు మోడ్చెదన్॥ ౨౫౮

ఉ॥ ఓనలినాక్షు! నన్గరుణ నోమగ నెంచెద వేని వేగమే
మానవ జన్మ మెత్తి మటుమాయలమారిని రావణాసురున్
సూనులతోడ ద్రుంచి రవిసూనుని లోకము జూడ బంపుమీ
భానుకులంబు నీజనికి భాజనమై తగియుండె నీతరిన్॥ ౨౫౯

చ॥ అనవిని శంకరుండనియె నచ్యుత విన్నప మాలకించు మీ
ఘనుడితడిష్టి నీకరుణ గాంచ సుతాళిని బొందజేసె నీ
వనితర లభ్యమా జనిని యద్భుత మీతని భార్యలందునన్
గనగ ననుగ్రహింపు మిక కాంచనచేల జగంబు గావగన్॥ ౨౬౦

చ॥ మునులు వినమ్రులై హరికి మూర్ఖులు దైత్యులు మమ్మునర్వదా
ఘనమగురీతి బాధలను కాననమందున బెట్టిరార్పటి
న్మనమున శంకలేక సుసమాధి నివిష్టుల గూల్చి రుగ్రులై
యనయము యజ్ఞవిఘ్నముల నజ్ఞత జేసిరి వాని గూల్పవే॥ ౨౬౧

గీ॥ తార్క్ష్యవాహన దశరథ తరుణులందు
సుతుడవైబుట్టి రావణు సుతులతోడ
వేగకడతేర్చవలయును వేదవేద్య
మాకు శరణంబ వగుమయ్య మాన్యచరిత॥ ౨౬౨

చ॥ అనవిని సర్వరక్షకుడు హర్షముతోడుత పద్మజాదులక్
గనుగొని భీతినొందకుడు కాశ్యపిబుట్టుదు మానవాకృతిం
దనుజుల రావణాసురుని తత్సుతుల న్వది ముట్టగూల్చెదం
మనమున శంకవీడుడిక మంచిగగల్గుసుఖంబు మీకికన్॥ ౨౬౩

గీ॥ అభయమిచ్చితి భయమేల నమరులార
సకల శుభములబొందుచు స్వర్గమందు

ఉ॥ తేకువ పెక్కువర్షములు తీవ్రతపంబొనరించి పద్మజుం
లోకువజేసి లోకము లలోలత బాధలపెట్టి మమ్ము న
త్తాకలబెట్టె దుష్టుడగు రావణుడెంతటి క్రూరచిత్తుడో
వీక దయారసంబునను వేగమ మానవరూపుదాల్పవే॥ ౨౭౦

సుగంధి॥ భూమినంతయునేలువాడు భూభుజుండు వేడుకన్
కామితంబునొందగా బ్రకామమిష్టిని జేసెబో
సామగానలోల! వేగ సత్సుతాప్తిమూలమై
భామలందు నీవుబుట్టి భారమంతయు దీర్పవే॥ ౨౭౧

వ. అని సుపర్వాణులు విన్నవించిన సర్వజ్ఞుండగు శ్రీమన్నారాయణుడు వసుమతియందు మానవరూపంబున నవతరించుటకు నిశ్చయించుకొని,

గీ॥ సంతతిగోరి యర్చించుసత్వగుణుని
దశరథాహ్వయు ధర్మజ్ఞు తండ్రిగాగ
దనమనంబున దలచెను దశరథుండు
సర్వమెరిగిన సంపూర్ణ శక్తుడగుట॥ ౨౭౨

వ. అపుడు నారాయణుండు విబుధవరుల నవలోకించి మీరు వచించిన వాక్యంబుల తత్వమెఱింగితిని. యిక మీయభీష్టంబు ఫలించును. మీకు మేలుగలుగును. నేను దశరథునకు పుత్రచతుష్టయరూపంబున నవతరించి సపరివారుండగు రావణునిబరిమార్చి లోకులకమందానందంబు సంపాదించెదనని యభయదానంబొసగి ధాతృముఖ దేవబృంద వంద్యమానపదద్వయుడై యంతర్ధానంబుజేసె. బృందారకులందరు దమ తమ భాగముల బరితృప్తులై రావణునివలన దమకుభయమిక గలుగబోదని భావించి సంతసించిరి.

ఉ॥ తేకువ పెక్కువర్షములు తీవ్రతపంబొనరించి పద్మజుం
లోకువజేసి లోకము లలోలత బాధలపెట్టి మమ్ము న
త్తాకలబెట్టె దుష్టుడగు రావణుడెంతటి క్రూరచిత్తుడో
వీక దయారసంబునను వేగమ మానవరూపుదాల్ప వే॥ ౨౭౦

సుగంధి॥ భూమినంతయు నేలువాడు భూభుజుండు వేడుకన్
కామితంబునొందగా బ్రకామమిష్టినిజేసెబో
సామగానలోల! వేగ సత్సుతాప్తిమూలమై
భామలందు నీవుబుట్టి భారమంతయు దీర్ప వే॥ ౨౭౧

వ. అని సుపర్వాణులు విన్నవించిన సర్వజ్ఞుండగు శ్రీమన్నారాయణుడు వసుమతియందు మానవరూపంబున నవతరించుటకు నిశ్చయించుకొని,

గీ॥ సంతతిగోరి యర్చించుసత్వగుణుని
దశరథాహ్వయు ధర్మజ్ఞు తండ్రిగాగ
దనమనంబున దలచెను దశరథుండు
సర్వమెరిగిన సంపూర్ణ శక్తుడగుట॥ ౨౭౨

వ. అపుడు నారాయణుండు విబుధవరుల నవలోకించి మీరు వచించిన వాక్యంబుల తత్వమెఱింగితిని. యిక మీయభీష్టంబు ఫలించును. మీకు మేలుగలుగును. నేను దశరథునకు పుత్రచతుష్టయరూపంబున నవతరించి సపరివారుండగు రావణునిబరిమార్చి లోకులకమందానందంబు సంపాదించెదనని యభయదానంబొసగి ధాతృముఖ దేవబృంద వంద్యమానపదద్వయుడై యంతర్ధానంబుజేసె. బృందారకులందరు దమ తమ భాగముల బరితృప్తులై రావణునివలన దమకుభయమిక గలుగబోదని భావించి సంతసించిరి.

వ. అని బలికిన విని దశరథుండు వినయంబున కరముల మోడ్చి సంతుష్టాంతరంగుడై,

చ॥ అనఘుడు భక్తి మ్రొక్కులిడి యద్భుత హర్షములొక్కరీతిగా
మనమున దొంగలింపగను మన్ననజేయుచు బల్కె నేనికన్
వినయముతోడ జేయదగు విస్తృతకార్యము జెప్పవేయనన్
ఘనమిది దివ్యపాయసము గ్రక్కున దీని పరిగ్రహింపుమీ॥ ౨౬౭

చ॥ ఎసగిన భక్తిచేకొనుము హేమఘటంబున నున్న దీని నీ
కొసగగ దెచ్చితిన్నృభము నూర్జిత భాగ్యము సత్సుతోదయం
బసమ మనామయంబు నతి హర్షము గల్గును ప్రేయసీ సతీ
విసరము భక్తిమై మెసగ వేగమ నిమ్మిక గోర్కె దీరెడిన్॥ ౨౬౮

వ. ఓ మహారాజా! దశరథరాజ! భవత్కృతమగు నీ యిష్టికి దేవేంద్రాది సర్వదేవతలును సంతసించి నిన్ను కరుణించి యీ కాంచన పాయస పాత్రను నీకు బంపిరి. ఈ పాయసము పుత్రీయము, సర్వ సంపత్ప్రదము, శుభదము, గాన సత్వరముగ దీనిని గొని చని నీ పడతుల కొసగుము. నీ పత్నులు భక్తిని దీనిని భుజించి సత్పుత్రవతులగుదురు. పొమ్మని బలికి యా పాత్రను దశరథుని కొసగి యా భూతము దన పదమున కేగెను. అప్పుడు దశరథుడు

క॥ కడుపేదకు నిధి యబ్బిన
వడువున సంతోష మందె వర నృపు డంతన్
వడి దన కాంతల చెంతకు
కడు ముదమున నతడు వోవ కాంతలు మిగులన్॥ ౨౬౯

వ. తమ సన్నిధానముకు దయచేసిన భానుకులావతంసంబగు దశరథమహారాజును వీక్షించి భయభక్తుల బ్రణమిల్లి దమ కాంతుని

వ. అని బలికిన విని దశరథుండు వినయంబున కరములమోడ్చి సంతుష్టాంతరంగుడై,

చ॥ అనఘుడు భక్తిమ్రొక్కులిడి యద్భుత హర్షములొక్కరీతిగా
మనమున దొంగలించగను మన్ననజేయుచు బల్కెనేనిక౯
వినయముతోడ జేయదగు విస్తృతకార్యము జెప్పవేయన౯
ఘనమిది దివ్యపాయసము గ్రక్కున దీని పరిగ్రహింపుమీ॥ ౨౬౭

చ॥ ఎసగిన భక్తిచేకొనుము హేమఘటంబున నున్న దీని నీ
కొసగగ దెచ్చితిన్శుభము నూర్జిత భాగ్యము సత్సుతోదయం
బసమ మనామయంబు నతి హర్షము గల్గును ప్రేయసీ సతీ
విసరము భక్తిమై మెసగ వేగమ నిమ్మిక గోర్కె దీరెడిన్॥ ౨౬౮

వ. ఓ మహారాజా! దశరథరాజ! భవత్కృతమగు నీ యిష్టికి దేవేంద్రాది సర్వదేవతలును సంతసించి నిన్నుకరుణించి యీ కాంచన పాయస పాత్రను నీకు బంపిరి. ఈ పాయసము పుత్రీయము, సర్వ సంపత్ప్రదము, శుభదము, గాన సత్వరముగ దీనిని గొని చని నీ పడ తుల కొసగుము. నీ పత్నులు భక్తిని దీనిని భుజించి సత్పుత్రవతు లగుదురు. పొమ్మని బలికి యా పాత్రను దశరథుని కొసగి యా భూతము దన పదమున కేగెను. అప్పుడు దశరథుడు

క॥ కడుపేదకు నిధి యబ్బిన
వడువున సంతోష మందె వర నృపు డంతన్
వడి దన కాంతల చెంతకు
కడు ముదమున నతడు వోవ కాంతలు మిగులన్॥ ౨౬౯

వ. తమ సన్నిధానముకు దయచేసిన భానుకులావతసంబగు దశరథమహారాజును వీక్షించి భయభక్తుల బ్రణమిల్లి దమ కాంతుని

ఉ॥ కాంతలు పాయసంబు నిజకాంతుడు జూడ భుజించిరంత దు
ర్దాంత కృకీటయోని హరిదశ్వని కాశరుచి ప్రదీప్తముల్
శాంతసురాంగనా హృదయ సంతతతాప నిపీడనంబులా
శాంతసుకీర్తనీయ గుణతాంత సుగర్భములైన గర్భముల్॥ ౨౮౫

చ॥ సలలితగర్భభారయుత సాధ్వులగాంచి నితాంతహృష్టుడై
జలరుహ మిత్రవంశజుడు శక్రసమానుడయోధ్యనుండె నా
బలరిపుడు న్శచీయుతుడు భాసురనాకమునందు దేవతా
బలములు సిద్ధసాధ్య ముఖభవ్యులు గొల్వగ నుండురీతిగన్॥ ౨౮౬

గీ॥ దశరథుండప్డు క్షణమైన దారతతిని
విడువకుండగ సేవించె విమల యశుడు
రాజుదారల విడువక రక్తిదవిలి
నిత్యసేవల జేయుట నియతిగాదె॥ ౨౮౭

వ. మరియు రాజదారలు నాయాథ గర్భలై యభూత పూర్వ శోభా విశేషంబున ప్రకాశించుచుండిరి,

గీ॥ దేవహితమునుగోరుచు దైత్యహరుడు
రాజపత్నుల యందున రమ్యముగను
తనదు తేజంబు నిలుపుచు ధరణీధవుని
నమిత సంతోష పాథోధి యందు ముంచె॥ ౨౮౮

వ. అంత పద్మనాభుడు భూలోకమున దుష్ట సంహారమునకును సాధు సంరక్షణకును, సూర్యవంశంబున నవతరించుట బరికించి పరమానందభరంబున,

గీ॥ అమరులను గాంచి బలికె నాయబ్జభవుడు
భూమి భారంబు దీర్పగ పుడమియందు
శ్రీశుడుదయించె భక్తిని సేవజేయ
బుత్రులను గాంచుడిక మీరు పుడమియందు॥ ౨౮౯

ఉ॥ కాంతలు పాయసంబు నిజకాంతుడు జూడ భుజించిరంత దు
ర్దాంత కృకీటయోని హరిదశ్వని కాశరుచి ప్రదీప్తముల్
శాంతసురాంగనా హృదయ సంతతతాప నిపీడనంబులా
శాంతసుకీర్తనీయ గుణతాంత సుగర్భములైన గర్భముల్॥ ౨౮౫

చ॥ సలలితగర్భభారయుత సాధ్వులగాంచి నితాంతహృష్టుడై
జలరుహ మిత్రవంశజుడు శక్రసమానుడయోధ్యనుండె నా
బలరిపుడు న్శచీయుతుడు భాసురనాకమునందు దేవతా
బలములు సిద్ధసాధ్య ముఖభవ్యులు గొల్వగ నుండురీతిగన్॥ ౨౮౬

గీ॥ దశరథుండప్డు క్షణమైన దారతతిని
విడువకుండగ సేవించె విమల యశుడు
రాజుదారల విడువక రక్తిదవిలి
నిత్యసేవల జేయుట నియతిగాదె॥ ౨౮౭

వ. మరియు రాజదారలు నాయాధ గర్భలై యభూత పూర్వ
శోభా విశేషంబున ప్రకాసించుచుండిరి,

గీ॥ దేవహితమునుగోరుచు దైత్యహారుడు
రాజపత్నుల యందున రమ్యముగను
తనదు తేజంబు నిలుపుచు ధరణీధవుని
నమిత సంతోష పాథోధి యందు ముంచె॥ ౨౮౮

వ. అంత పద్మనాభుడు భూలోకమున దుష్ట సంహారమునకును
సాధు సంరక్షణకును, సూర్యవంశంబున నవతరించుట బరికించి
పరమానందభరంబున,

గీ॥ అమరులను గాంచి బలికె నాయబ్జభవుడు
భూమి భారంబు దీర్పగ పుడమియందు
శ్రీశుడుదయించె భక్తిని సేవజేయ
బుత్రులను గాంచుడిక మీరు పుడమియందు॥ ౨౮౯

గీ॥ గోళ్లు శిలలును ద్రుమములు కోరలరయ
నాయుధంబులు గాగల్గి యస్త్రశస్త్ర
మర్మమెల్లను దెలియుచు మహితులగుచు
కామరూపులు శాస్త్రార్థ కలితమతులు॥ ౧౯౮

సీ॥ కొండల పిండిగ గొట్టంగ నేర్తురు
తరుషండముల గూల్ప దగినవారు
సాగరములరొంపి సలుపగ దగుదురు
మింటికెగసి సూర్యుమింగగలరు
చుక్కలదాకను శూరత నెగురుచు
మేఘపంక్తులబట్టి మెలుపగలరు
ప్రాగద్రిపైనుండి పశ్చోత్తియస్తాద్రి
లంఘింపగలిగిన లలితజవులు

గీ॥ నిఖిలజగముల నొకసారి నియమగతిని
సంచరించగ జాలిన సత్వయుతులు
శూరులందర దోకలజుట్టికట్టి
విడిచిపెట్టంగ గలిగిన వీర్యయుతులు॥ ౧౯౯

మత్తకోకిల॥ అట్టివానర వీరులందున నాఢ్యులుత్తమ వీర్యులుం
యెట్టిశూరులనైన నేర్పున నేపణంచగ శక్తులుం
పట్టభద్రులు వార్యశౌర్యులు భానుపుత్రపురస్సరుల్
దిట్టలై కపిసేననెల్లను దిద్దిరుత్తమ పద్ధతిన్॥ ౨౦౦

గీ॥ శక్రపుత్రుని వాలిని శమితరిపుని
సూర్యపుత్రుని సుగ్రీవు శూరువీరు
నన్నదమ్ముల గొలిచిరి హరులుమిగుల
నీలు హనుమంతు నలనాము నిపుణమతులు॥ ౨౦౧

గీ॥ రాజులందరు సత్కార రాజినంది
గురునిచరణంబు లర్చించి గూర్మితోడ
సంతసించుచు దమతమ సచివ సహితు
లగుచు నేగిరి పురములనమల గతిని ౩౦౮

గీ॥ రాజులేగిన పిమ్మట రాజరాజు
విప్రపుంగవ యుక్తుడై క్షిప్రముగను
దనయయోధ్యకు జేరెను దారయుతుడు
ధర్మపథమున నడిచెడి దశరథుండు॥ ౩౦౯

గీ॥ ఋష్యశృంగుడు జనియెను ఋషులతోడ
శాంతయును రోమపాదుడు చక్కనడువ
సకల పరివారములు తోడ సాగిరాగ
రాఘవార్చితుడై జనె రమ్య సరణి॥ ౩౧౦

క॥ సుత సంప్రాప్తిని గోరుచు
మతిమంతుడు దశరథుండు మానితపతియై
యతి సంతోషము తోడుత
సతతము సుఖసక్తి నచట జక్కగ నుండెన్॥ ౩౧౧

ఉ॥ కన్నులు చల్లగాను గసిగందుల నెన్నడు గాంచువాడ యిం
కెన్నడు గోర్కె దీరునని యెంచుచు నువ్విళులూరుచుండగా
గ్రన్నన రాజపత్నులకు గర్భపు చిహ్నము లొప్పె వింతగా
మన్ను దినంగబూనిరి సమంచిత వాంఛలు హెచ్చెహెచ్చుగాన్॥

గీ॥ అంత వేవిళ్ళు గలిగె నాయబలలకును
చూచుకంబులు నలుపయ్యె చూచుచుండ
మేనుజిక్కెను నడుమెంతొ మేటియయ్యె
కనుల నెరుపెక్కె రతివాంఛ గలుగకుండె॥ ౩౧౩

గీ॥ రాజులందరు సత్కార రాజినంది
గురునిచరణంబు లర్చించి గూర్మితోడ
సంతసించుచు దమతమ సచివ సహితు
లగుచు నేగిరి పురములనవుల గతిని ౩౦౮

గీ॥ రాజులేగిన పిమ్మట రాజరాజు
విప్రపుంగవ యుక్తుడై క్షిప్రముగను
జనయయోధ్యకు జేరెను దారయుతుడు
ధర్మపథమున నడిచెడి దశరథుండు॥ ౩౦౯

గీ॥ ఋష్యశృంగుడు జనియెను ఋషులతోడ
శాంతయును రోమపాదుడు చక్కనడువ
సకల పరివారములు తోడ సాగిరాగ
రాఘవార్చితుడై జనె రమ్య సరణి॥ ౩౧౦

క॥ సుత సంప్రాప్తిని గోరుచు
మతిమంతుడు దశరథుండు మానితపతియై
యతి సంతోషము తోడుత
సతతము సుఖశక్తి నచట జక్కగ నుండెన్॥ ౩౧౧

ఉ॥ కన్నులు చల్లగాను గసిగందుల నెన్నడు గాంచువాడ యిం
కెన్నడు గోర్కె దీరునని యెంచుచు నువ్విళులూరుచుండగా
క్రన్నన రాజపత్నులకు గర్భపు చిహ్నము లొప్పె వింతగా
మన్నన దనంగబూనిరి సముచిత వాంఛలు హెచ్చుహెచ్చుగాన్॥

గీ॥ అంత వేవిళ్ళు గలిగె నాయబలలకును
చూచుకంబులు నలుపయ్యె చూచుచుండ
మేనుజిక్కెను నడుమెంతొ మేటియయ్యె
కనుల నెరుపెక్కె రతివాంఛ గలుగకుండె॥ ౩౧౩

గీ॥ కార్తికవ లక్షచంద్రుని గతిని వారి
ముఖము తెలుపెక్కె గనుగొన ముదముగొలిపె
చనుల కార్శ్య మలరెను జడత హెచ్చె
నాభి వికసించె మాంద్యంబు నడల గలిగె॥ ౩౧౪

గీ॥ వళులు విరియంగబారెను నలతయలరె
నల్లనయ్యెను నూగారు నవ్యకాంతి
కలలు మంచివికసిగెను కాంతలకును
మనసుమిక్కిలి యానంద మహితమయ్యె॥ ౩౧౫

క॥ వటపత్రంబును బోలిన
కుటిలాలక గర్భమిపుడు గురుభరయుతమై
వటపత్రమె యనబరగెను
వటపత్రమునందు బాడువాడుండుటచే॥ ౩౧౬

గీ॥ కమలబాహుల బంధంబు గనినవాని
భక్తహృదయ బంధంబు బడయువాని
భామలప్పుడు దమగర్భ భవనమందు
బంధమొందింప బడసిరి భాగ్యవశత॥ ౩౧౭

గీ॥ పుష్పగంధులు వెలసిరిపూర్ణగర్భ
భరితలై రమ్యకాంతిని భామలిపుడు
కలువపూజేసి కడుపున నలరదాల్చి
మెఱయుప్రాచీదిశాంగన మెఱపుదెగడి॥ ౩౧౮

క॥ నెలలు పదిరెండు జరిగిన
నలసటలుం గలిగెమిగుల నల వనితలకున్
విలసిల్లె కళలుమిక్కిలి
యలవడె సీల్లాడునట్టియహములు మిగులన్॥ ౩౧౯

శ్రీరామావతార ఘట్టము.

క॥ క్రతుపూర్తి యైనపిమ్మట
గతమయ్యెను ఋతువు లారుగనుగొను చుండన్
హితమగు పదిరెండవనెల
నతి నొందెడి చైత్రశుక్ల నవమిని వేడ్కన్ ౩౨౦

గీ॥ అదితిభమునందు మధ్యాహ్నమైన తఱిని
పంచఖగములు తమ యుచ్చభములనుండ
కర్కటాఖ్యరాశిని కములనైరి
దేవగురువరుతోఁ గూడి తేజరిలఁగ॥ ౩౨౧

క॥ సాయనమగు గ్రహ సంపద
శ్రేయముగా నుచ్చభముల జెలఁగుచు నుండన్
బాయకరము యురమున గల
మాయాజిత సర్వలోక మహితుఁడు బుట్టెన్॥ ౩౨౨

గీ॥ జగదధీశుని సర్వేశు చక్రహస్తు
సర్వలక్షణ సంయుక్తు చారువక్త్రు
దశరథానంద కందుని దైత్యహరుని
యచ్యుతార్థాంశమగు వాని యమరవర్యు॥ ౩౨౩

గీ॥ అమిత తేజోభిరాముఁడై యలరు వాని
గన్న కౌసల్య విలసిల్లె కాంతి మిగిలి
యమరవరుఁడైన శక్రుని యార్యవినుతు
వజ్రపాణిని గన్నట్టి వనిత వలెను॥ ౩౨౪

క॥ సకల జగత్పద్మంబులు
వికసింపగ జేయనెంచి విష్ణ్వాదిత్యుం
డకలంక కోసలాధిప
సకలార్థ సుతాసుపూర్వ సంధ్యను బొడమెన్॥ ౩౨౫

గీ॥ సకల సద్గుణ ఖనికైక యమలగుణుని
కమల నయనుని సుముఖుని కాంతియుక్తు
జనమనోహరు లావణ్య సహిత దేహు
దీర్ఘబాహుని గనియెను ధీరు వీరు॥ ౩౨౬

గీ॥ అలసుమిత్ర గనియెను హర్ష యుతుల
యమళులను సర్వరిపు కాలయముల ఘనుల
గనుల కానంద మొనరించు కాంతియుతుల
చారు లక్షణ యుక్తుల చంద్ర ముఖుల॥ ౩౨౭

సీ॥ మొలక నవ్వులతోడ వలరాజు వగతోడ
నలరాజు నవకంబు జెలువుతోడ
నరచందురుని బోలి యిరవొంది పసమించు
కమనీయ సత్వాల కలనతోడ
నల తమ్మిరేకుల కలకలనవ్వించు
గరువంబుగల సోగ కనులతోడ
తిల పుష్పమునుదిద్దగల తీరు గలిగిన
మురిపెంపు సిఁగల ముక్కుతోడ

గీ॥ గనుల కానంద మొదవించు కాంతితోడ
కలవ దొరసిగ్గు నిరసించు కలలతోడ
మెరయు పుత్రుని కౌసల్య మెరుగుబోడి
గనియె ప్రాక్సతిచంద్రుని గనిన యటుల॥ ౩౨౮

సీ॥ సకలదిక్కులు సుప్రసన్నములయ్యెను
గంధర్వ గానంబుగలిగె దివిని
చలువనెత్తావుల సంచరించెనుగాలి
కుసువర్షంబులు గురిసెమింట

సురదుందుభుల మ్రోతలును భక్తుల వినిపించె
జయ జయయని దేవసంఘమనియె
పరగ త్రేతాగ్నులు ప్రజ్వరిల్లుచునుండె
సాధులు సంతోషసక్తులైరి

గీ॥ కష్టచరితులు కష్టసంకలితులైరి
వానజక్కగ గురిసెను వసుధ పండె
మనుజులెల్లరు సంతోషమగ్నులైరి
బాలుపుత్రుని కౌసల్య భామగనగ॥ ౩౨౯

గీ॥ పురముమిక్కిలి శోభిల్లె భూవరునకై
భూమిగోధన వస్త్రాదికమ్ము భూసురాళి
సరసచాతుర్య వాక్పూర్వ సాధుచర్య
సంస్తవాంచిత మానసనస్తమగుచు॥ ౩౩౦

గీ॥ ధరణిగలవారి నందరి పరగి కీర్తి
ధనముచేతను తనిపెను దశరథుండు
వీరువారను భేదంబు విడచి ధర్మ
సరణి దాటకసత్కార సరణినెఱపె॥ ౩౩౧

గీ॥ వాగగోచరమైనట్టు వైభవముల
కర్ణపేయంబులైనట్టి కల్పకలను
వీణతంత్రుల ప్రేక్ష్యనువింతగాను
పాటపాడించిరింపుగా భవ్యులపుడు॥ ౩౩౨

గీ॥ ఉత్సవాలోక నాయాత ముగ్ధజనము
పట్టణంబంతనిండిన భవ్యగరిమ
జెప్పశక్యంబుగానట్లు చెలగిమిగుల
నిసుకజల్లిన నిలబడదించుకైన॥ ౩౩౩

నామకరణము.

గీ॥ పురుడు పదిరెండుదినములు బుచ్చినపుడు
నామకరణోత్సవము జేసెనాణెముగను
రాముడనిబల్చె జ్యేష్ఠుని రమ్యఫణితి
భరతనాముడు కైకేయి పట్టియయ్యె॥ 334

గీ॥ లక్ష్మణుండును శత్రుఘ్న లలితనామ
లనగనొప్పిరి సౌమిత్రుబార్యసుతులు
చాలయోచించి గురుడిట్లు సరసముగను
నామధేయంబు లొనరించె నవ్యసరణి॥ 335

వ. వశిష్ఠమహర్షి సర్వజ్ఞుడగుట చాల యోచించి యీ నామంబుల నుంచెను. సకలజన మనోభిరాముడగుటను పురుషుల దృష్టిచిత్తములకు కూడ మోహాకరమైన రూపము గలవాడగుటను. జ్యేష్ఠుని రాముడనియు, రామ ప్రవాసకాలమున రాజ్యభార వాహకుడగుట భరతుడనియు, కైంకర్య లక్ష్మీయుక్తుడగుట లక్ష్మణుడనియు, అంతశ్శత్రువులను బాహ్యశత్రువులను జయించువాడగుట శత్రుఘ్నుడనియు నలుగురికి నామధేయముల నొనర్చె,

చ॥ అరయగ దివ్యపాయస సమాప్తమ భాగముచేత బుట్టెనా
భరతుడు కేకయాత్మజకు భక్తుడు రామచతుర్థభాగుడై
పరగెను లక్ష్మణాహ్వయుడు పాయసమందు చతుర్థభాగుడై
వరలె సుమిత్ర గర్భమున వాసిగ రామ సమార్ధభాగుడై॥ 336

చ॥ భరతుని భాగతుల్యమగు భాగముచేత సుమిత్రసూనుడై
వరగుణి లక్ష్మణానుజుడు వైరికులాంతకు డుద్భవించెనా
భరతుడు పుష్యమీనముల బాగుగ బుట్టె సుమిత్రపుత్రులీ
ధరణిని కర్కటోద్భవులు దాంతులు సర్పభజాతులిద్దరున్॥ 337

గీ॥ యనుజులు సుమిత్రగనియె నయ్యిరువురల
లక్ష్మణాఖ్యుని శత్రుఘ్న లలితనాము
ప్రోష్ఠపద కాంతి యశస్సు ప్రతుర్థిలంద
రమలగుణ రూప లక్షణు లార్యనుతులు॥ ౩౩౭

వ. అప్పుడు,

సీ॥ దివిజుల దిగులంత దీరెను దివిజారి
గుండెలు దడదడ గొట్టుకొనియె
విమలచిత్తుల మనస్తమము శాంతినిబొందె
దుష్టమనంబుల దుఃఖ మొదవె
వసుధా చకోరాక్షి వగపులు విగజారె
మునులకు మోదంబు మొలకలెత్తె
గ్రహములు నిజకాంతి కలితులై పరిపూర్ణ
బలముతో గూడిరి భవ్యభముల

గీ॥ సకల జగముల కళ్యాణ సమితిగలిగె
నెలకు రెండేసి వానలు నేలగురిసె
సాధుజనులకు సంతోష సమయమయ్యె
నంబుజాక్షుండు రాముడై యవతరింప॥ ౩౩౯

వ. ఆసమయంబున,

సీ॥ దివిజుల నర్చించె ద్విజులకు ధనధాన్య
గోభూహిరణ్యాది కోటులిచ్చె
షడ్రసయుక్తమౌ పరమాన్నములమెక్కి
"తృప్తాస్మి" యనుచుండె ద్విజులుమిగుల
కామితంబులనెల్ల కరుణలేవనకిచ్చె
సకలరాజేంద్రుల సత్కరించె

నింతుల నందర నింపుగ పూజించె
బాలుల సంతోషపరచెనుగల

గీ॥ ధరణిగలవారి నందర దగినరీతి
ధనముచేతను దనిపెను దశరథుండు
వీరువారను భేదంబు విడిచిపెన్న
నరణిదాటక సత్కార సమితిచేసె॥ ౩౮౦

వ. అంత బాలుడు,

చ॥ పిడికిట నొక్కపెట్టునను పెట్టిన రాముడు డిల్లుదాననే
కడువడి భాధలన్నియును గండడగుం భయమందకుండుడీ
పిడికిలి జూడుడంచు గనుపేర్మిని దెల్పెడి రీతి నింపుగా
పిడికిలిబట్టి యాడు దనుపెద్దలు మెచ్చుచు జూచుచుండగన్॥ ౩౮౧

ఉ॥ నాయన! గన్నతండ్రి రఘునాయక గన్నుల మూయ వేమిరా
నాయన! నిద్రపోర తనువా యిని తమ్ములు నిద్రపోవగా
పాయక నాటలాడెదవు పంతమ! నీకు సదా వినిద్రతన్
మూయని వేయికంటిదొర ముగ్ధుడ యన్నను నిద్రపోయెడిన్॥ ౩౮౨

గీ॥ సుదతి యొక్కతె రాముని జూచి వేగ
పొత్తిగుడ్డలతో నెత్తి హత్తి చనుల
ముద్దుపెట్టుచు నవ్వించి ముదముతోడ
నింతి కౌసల్య నీ భాగ్య మిమగా యనియె॥ ౩౮౩

వ. మరియొకతె,

గీ॥ మంగళము రామరాఘవ మంగళంబు
మంగళము దశరథ సుత మంగళంబు
మంగళము దేవ సంస్తుత మంగళంబు
మంగళము లక్ష్మణాగ్రజ మంగళంబు॥ ౩౮౪

గీ॥ అలవశిష్ఠర్షి రాముని గలయఁగాంచి
దివ్యదృష్టిని గనినట్టి దివ్యమూర్తి
యితఁడె యని యెంచి తన భాగ్య మెట్టిదనుట
కద్భుతంబంది హర్షించె నఖిల విధుల॥ ౩౮౫

క॥ పౌరోహిత్యము జేయుట
సారాచారంబుగాదు సాఫల్యమైనం
శ్రీరాముని సేవింపగ
పౌరోహిత్యంబుజేయ పాల్పడితిని గా॥ ౩౮౬

గీ॥ ఎప్పుడు కమలేశు డీధాత్రి నేలదలచి
పూజ్య మనువంశమందున బుట్టుననుచు
దలపుగలిగెనో యప్పుడె దగనితుచ్ఛ
వృత్తినిటు చేయదలచితి బత్తిచేత॥ ౩౮౭

గీ॥ భక్తవరులను సేవించ భక్తిహృదయు
వర్తియగుహరి హర్షించు నాటనుండి
గానభక్తులసారుల కలుషహరుల
సేవజేయుచు గనుగొంటి శ్రీనిటుల॥ ౩౮౮

వ. అని పరమసంతోష సాగర తరంగ డోలికల నూగుచున్న చిత్తంబుగలిగి యిహపరభాగ్యంబులన్నియు నీ తేజోమూర్తియేయని దలచి యనవరతావలోకన కుతూహలుండై యుండె. దశరథభూపాలుడును రామసౌందర్య విలోకనమున తృప్తినొందనివాడగుచు నెల్లప్పుడును పుత్రసాన్నిధ్యమునసే నివసించి యుగంబుల క్షణంబులవలె బుచ్చుచుండె. రామలక్ష్మణ భరతశత్రుఘ్నులు నలుగురును చూపరులకానందమును గలిగించుచు దినదినాభివృద్ధినొందుచుండిరి.

సీ॥ శతకోటిబ్రహ్మాండ సందోహములనుండు
సకలలోకంబుల సర్వసురుల

విధిముఖాదుల దైత్యవిభులను మనుజుల
సర్వసత్వంబుల జడచయముల
సూర్యేందు ముఖ్యుల శుభలీలసృష్టించి
రక్షించి ద్రుంచెడి రమ్యమైన
తగనిజంజాటంబు తలదాల్చియాటల
మఱిగిన దనుజారిమాధవుండు

గీ॥ దశరధాత్మజుడై పుట్టి దల్లిమిగుల
ముద్దులాడగ నవ్వుచు మురిపెమునను
యాటపాటల నానంద మధికముగను
గలుగజేసెను గనుగొను కాంతలకును॥ ౩౮౯

వ. అంత క్రమక్రమముగ బాలురు వృద్ధిబొంది యాటపాటల
కలరుచు నత్త, తాత, యక్కా, యను నవ్యక్త మధురపదంబుల
నుచ్చరించుచు భూమియందు ప్రాకుచు గనుంగొనువారల నానందింప
చేయుచుండిరి. అంత యారవ మాసమున యథావిధిగ నన్నప్రాశన
మహోత్సవములు జరిపిరి. పిదప వారు తప్పటడుగులిడుచు నడుచుటయు
క్రమంబుగ పరుగులిడి యాటలాడుట కారంభించుటయు గలిగెను.

ఉ॥ తమ్ములతోడగూడి తనతల్లులు జూడగ నాటలాడుచో
గ్రమ్ముశ్రమాంబు బిందువుల గమ్మని చేలముచేత నొత్తియా
తమ్ముల చేని వంశజుని తద్దయురాముని బ్రోలుద్రావరా
రమ్మని తల్లిబిల్వగను రాముడు లక్ష్మణుజూపు వ్రేలితో॥ ౩౯౦

ఉ॥ తల్లిసుమిత్రలక్ష్మణుని తాంతముడస్సితి బాలుబ్రావరా
యుల్లము చల్లనౌననగ నుత్సుకతం రఘురాముజూపుచుం
తల్లి నివ్రేలుబట్టి పెదతల్లిసమీపము జేర లాగగా
తల్లులునవ్విపుత్రులకు ద్రాగగ స్తన్యము నిత్తురింపుగన్॥ ౩౯౧

ఉ॥ రాముఁడు బండునుయ్యాలకు రాములులక్ష్మణుఁడుండు నుయ్యాలన్
ప్రేమనుసోకనట్టులుగఁ బెట్టినహాయిగ నిద్రబోదు రా
రాములు దూరమందు నుప రాముఁడు నిద్దురబోఁడు లక్ష్మణుం
డామహనీయుచేరువర కమ్ముకత్తమై తగు బోరుబెట్టెడిన్॥ ౩౫౨

గీ॥ అట్లు శత్రుఘ్నుఁడు భరతుననుసరించు
పాలుద్రావెడి యప్పుడే పరమభక్తి
భరతుఁడెప్పుడు శ్రీరామభక్తిభరితుఁ
డగ్రజాజ్ఞానువర్తియై యలరుచుండు॥ ౩౫౩

గీ॥ భ్రాతలందరు సౌభ్రాతృభావమునను
తల్లిదండ్రుల గురువుల దగినరీతి
నుల్లసిల్లఁగఁ జేసిరి యుచితభంగి
గనులుగలవార లెల్లరు గనిరి ముదము॥ ౩౫౪

సీ॥ ఘల్లు ఘల్లుమని మ్రోయు గజ్జెలందెలు గల
పదకమలంబుల పసగునిడగ
చంద్రబింబముతోడ సరిఁబోలు ముఖముల
చిరునవ్వు వెన్నెలల్వెలుగుచుండ
కమలదళంబుల కలకలనవ్వెడి
కమనీయ కనుదోయి కళలనీన
నవరత్నగుంభిత నవ్యముక్తాహార
ములు రొమ్ములను వింత మురువుఁగూర్ప

గీ॥ తమ్ములును రామచంద్రుఁడు తల్లులలర
పిల్లలందరతోఁగూడి వెల్లివిరియు
నుల్లమైనట్టి హర్షాబ్ధిమునిగిమిగుల
నుల్లసిల్లిరి యాటలనుత్సుకతను॥ ౩౫౫

చ॥ పరిమళయుక్త తైలమున భాసురలీలను తల్లిమెల్లగా
శిరమున దేహమందునను చేతులనంటి జలంబుబోసి వే
వెరవగు ధూపసంగతిని వెంట్రుకలార్చియు వేణియల్లియున్
పరువగుసొమ్ము వెట్టియును పంపు నలంకృత వేదునాడగన్॥ ౩౫౬

సీ॥ పరమ మునీంద్రులు పరతత్వమనియెంచి
తనుమానసంబుల దవిలికొలువ
రాజులు తనుజూచి రాజనీతియె యిట్లు
కలుగబోలు నటంచు దలచుచుండ
తల్లులుతండ్రియు దమ పూర్వభాగ్యంబె
తనయుడయ్యె నటంచు దలచుచుండ
ప్రజలెల్లరును జూచి ప్రభవించె మనువని
తమతమ మనముల దలచుచుండ

గీ॥ మగువ లందరు మనమున మదనుడనగ
లక్షణజ్ఞులు లక్షణ లలితుడనగ
కనులకానంద మొనరింప గలిగినట్టి
చంద్ర సంకాశుడగు రామచంద్రుడలరె॥ ౩౫౭

గీ॥ అయ్య! రామయ్య! రావయ్య! యనుచు తల్లి
పట్టుకొనరాగ దొరకక పరుగులిడుచు
తల్లి యలసిన దరిజేరి తమ్ములకును
తల్లులను జూపు వ్రేలితో తల్లులలర॥ ౩౫౮

గీ॥ సకలకళ్యాణ గుణగణ సహితుడైన
రామచంద్రుని చంద్రునిరాక నిశిని
కనులు గలవారు కన్నుల గాంచిమదిని
సమ రసంబైన ప్రీతిని జాలగనిరి॥ ౩౫౯

వ. విద్యాభ్యాసమునకు తగినవయోవిశేషమంకురించుట తోడనే దశరథరాజేంద్రుడు వశిష్టానుమతంబున తగిన గురువుల సన్నిధానమున విద్యలనెల్ల జదివించెను. బాలురు నలుగురు సకలవిద్యల యందునను శస్త్రాస్త్రవిద్యలయందును హయారోహణ, గజారోహణాదుల యందును, మల్లవిద్యా విశేషంబులను, యసదృశ శక్తిసంపన్నులై తమగురువుల కానందంబు గలిగించుచుండిరని కుశలవులు వినిపించిరి.

క॥ మందార మాలికాధర
సుందాసుర తనయకాల సురముని వినుతా
బృందారక సంసేవిత
వందారు జనేష్టదాన వాసవవృక్షా॥ ౬౬౦

క॥ విశ్వేశ్వర విశ్వాత్మక
విశ్వోదర విశ్వవినుత విశ్వాధారా
విశ్వగత విశ్వరూపక
విశ్వాతిగ విశ్వసర్గ విలయస్థేమా॥ ౬౬౧

పంచచామరము. సరోజపత్ర నేత్రరాక్షసాళి మానఖండనా
పరాత్పరా మహానుభావ భానువంశశేఖరా
విరోధి మత్తదంతి సింహ వీరలోక సన్నుతా
పరాకులేక నన్ను గావు భానుపుత్ర వందితా॥ ౬౬౨

మాలినీవృత్తము. శమిత దనుజలోకా శాసితానేకధర్మా
కమల సదృశనేత్రా కామ సంకాశరూపా
నమిత సకలభూపా నవ్యపీయూషనామా
శమదమ గుణభూషా శాంతపాపప్రసేవ్యా॥ ౬౬౩

శా॥ లోకాతీత గుణాభిరాముడు రమాలోలుండు రామప్రభుం
డీకళ్యాణ కృతీశ్వరుం డజముఖాభీష్టార్థదుం డాఢ్యుడున్
శ్రీకళ్యాణ సుఖంబు లిచ్చి మనుచుం జేతోముదంబొప్పగా
నీకావ్యంబు రవీందు తారకలతో నింపొందు భద్రంబుగన్॥ ౨౬౮

మ॥ ఇదిరామానుజ యోగిరాజ కథితాభీష్టార్థ తత్వజ్ఞతా
పదవిభ్రాజితు యజ్ఞమూర్తిని మది న్భావించి స్వీయాన్వయు
న్ముదమొప్పారగ రాముతమ్ముని కథ న్ప్రేమాఫలాభంబుగా
సదయుల్మెచ్చ వచించితి న్మొదటిదా యాశ్వాసంబు రామ ప్రభో॥

గద్య

ఇది శ్రీమద్భగవద్రామానుజ కరుణాకటాక్ష పాత్ర యజ్ఞార్య పవిత్రవంశ్య
చతుస్సప్తతి పీఠాంతర్గత తనీయపీఠాధిష్ఠిత భారద్వాజస గోత్ర
పవిత్ర తిరుమలై యచ్చాన్ కాండూరు రాఘవాచార్య
దేశిక వేంకటాంబా పుత్ర విబుధజనవినయ చర్య
వేంకట తిరుమలాచార్య ప్రణీతంబగు
భరత చరిత్రంబను మహాప్రబంధము
నందు ప్రథమాశ్వాసము
సంపూర్ణము. శుభం
భూయాత్ ॥
శ్రీ శ్రీ శ్రీ



ప్రథమాశ్వాసమునకు ధనప్రదులు.

మ॥ రా॥ శ్రీ 1. రావుసాహెబు కోట్ల సన్యాసయ్యానాయుడుగారు దుమ్మగూడెం.
,, 2. సోమరాజు పురుషోత్తమదాసుగారు
,, 3. వోరుపుల అప్పలస్వామిగారు
,, 4. చెలికాని రంగయ్యారావుగారు యడవల్లి మొఖాసా.
,, 5. వల్లూరి లక్ష్మయ్యగారు
,, 6. గూడూరు మల్లిఖార్జునుడుగారు వంగూరు.
,, 7. పూళ్ళ శేషగిరిరావుగారు
,, 8. మొగళ్ల సుబ్బారావుగారు
,, 9. కొత్త పెరుమాళ్లయ్యగారు అంకనగూడెం.
,, 10. యీ రామయ్యగారు
,, 11. యీ వెంకటరంగయ్యగారు
,, 12. ముప్పాళ రంగయ్యగారు
,, 13. మామిళ్లపల్లి సుబ్బయ్యగారు
,, 14. వాడపల్లి భీమయ్యగారు
,, 15. మొర్రవినేని వెంకటనరసయ్యగారు
,, 16. యీ వెంకటప్పయ్యగారు
,, 17. యీ వెంకమ్మగారు
,, 18. యీ వెంకటాద్రియ్యగారు కొత్తపూరు.
,, 19. యీ సూరయ్యగారు
,, 20. యీ గోవిందయ్యగారు.
,, 21. యీ సుబ్బయ్యగారు
,, 22. యీ జగ్గమ్మగారు

,, 23. పెనుమాక లక్ష్మీనారాయణరావుగారు, కూచంపూడి.

,, 24. వీరప్రతాప కూర్మరాజుగారు తాలూకాదారు రాఘునాపురం.

,, 25. జూపల్లె ధర్మలింగయ్యగారు అశ్వారావుపేట.

,, 26. యీా సీతారామారావుగారు

,, 27. యీా దాసయ్యగారు పొట్టినారిగూడెం.

,, 28. చెలికాని సూర్యారావుగారు

,, 29. ఆత్మకూరి నాగరత్నంగారు నాగులవంచ.

,, 30. యీా కృష్ణయ్యగారు

,, 31. యీా నాగయ్యగారు

,, 32. యీా సీతయ్యగారు

,, 33. యీా చినకృష్ణయ్యగారు

,, 34 తేలుకుంట కృష్ణయ్యగారు

,, 35. యీా జగన్నాథంగారు

,, 36. చల్లా శేషయ్యగారు

,, 37. రాయపురి వెంకయ్యగారు

,, 38. యిమ్మడిశెట్టి కృష్ణయ్యగారు

,, 39. యీా పిచ్చయ్యగారు

,, 40. తేలుకుంట నారాయణగారు బొగ్గుగుంట.

,, 41. మాజేటి వరదయ్యగారు దొండపాడు.

,, 42. యన్నాకుల ఆంజనేయులుగారు జగ్గయ్యపేట.

,, 43. గోరుగుంట్ల మహాలచ్చయ్య బ్రదర్సువారు లింగ

,, 23. పెరుమాక లక్ష్మీనారాయణరావుగారు,
కూచిపూడి.

,, 24. వీరప్రతాప కూర్మరాజుగారు తాలూకాదారు
రాఘునాపురం.

,, 25. జూపల్లె ధర్మలింగయ్యగారు అశ్వారావుపేట.

,, 26. యీ సీతారామారావుగారు

,, 27. యీ దాసయ్యగారు పొట్టినారిగూడెం.

,, 28. చెలికాని సూర్యారావుగారు

,, 29. ఆత్మకూరి నాగరత్నంగారు నాగులవంచ.

,, 30. యీ కృష్ణయ్యగారు

,, 31. యీ నాగయ్యగారు

,, 32. యీ సీతయ్యగారు

,, 33. యీ చినకృష్ణయ్యగారు

,, 34 తేలుకుంట కృష్ణయ్యగారు

,, 35. యీ జగన్నాథంగారు

,, 36. చల్లా శేషయ్యగారు

,, 37. రాయపురి వెంకయ్యగారు

,, 38. యిమ్మడిశెట్టి కృష్ణయ్యగారు

,, 39. యీ పిచ్చయ్యగారు

,, 40. తేలుకుంట నారాయణగారు బొగ్గుగుంట.

,, 41. మాజేటి వరదయ్యగారు దొండపాడు.

,, 42. యన్నాకుల ఆంజనేయులుగారు జగ్గయ్యపేట.

,, 43. గోరుగుంట్ల మహాలచ్చయ్య బ్రదర్సువారు లింగా